ఎమ్మార్పీఎస్ చేపట్టిన 9వ రోజు రిలే నిరాహార దీక్షకు పరకాల జర్నలిస్టుల సంఘం మద్దతు



3లో

PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

రిజర్వేషన్ల పోరాటానికి ముందుండి నాయకత్వం వహిస్తా...



2లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 79 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 19 మార్చి 2025




# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

- ఆది నుంచి దళితులకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ
- దళితులను ముందువరసలో నిలిపింది కాంగ్రెస్ పార్టీయే
- ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలు అప్పగించి గౌరవించింది. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను సీఎంగా చేసింది కాంగ్రెస్ పార్టీ. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగింది. దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. 2004లో ఉషా మెహ్రా కమిటీ- వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది. ఇన్నాళ్లకు నేను సీఎంగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం వివరాలు 2లో

# చిన్నచిన్న కేసుల్లో బెయిల్ నిరాకరణలు

- ట్రయల్ కోర్టుల తీరుపై సుప్రీం అసహనం - ప్రజాస్వామ్యంలో పోలీస్ రాజ్యం కారాదని వ్యాఖ్య



**న్యూఢిల్లీ,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ట్రయిల్ కోర్టుల తీరుపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. చాలా సాధారణ కేసుల్లో దర్యాప్తు పూర్తయినప్పటికీ బెయిల్ పిటిషన్లను తిరస్కరించడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పు బట్టింది. వివరాలు 2లో

# నేడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

అంతకు ముందే కేబినేట్‌లో చర్చించి ఆమోదం



2లో

# కమీషన్ల మీదనే కాంగ్రెస్ దృష్టి

- హైడ్రా పేరుతో వసూళ్ల దందా
- పేదల ప్రతాపాలు.. పెద్దలతో ఒప్పందాలు : మాజీమంత్రి కేటీఆర్



**హైదరాబాద్,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** అక్రమ వసూళ్ల కోసమే కాంగ్రెస్ పార్టీ హైడ్రాను తీసుకొచ్చిందని మాజీమంత్రి కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను గాలికి వదిలేసి.. కమీషన్లు ఎక్కడ వస్తాయో అక్కడ దృష్టి పెట్టిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. హైడ్రా పేరుతో వసూళ్ల దందా.. మూసీ పేరుతో పేదల ఇండ్లపై పగబట్టిందని విరుచుకుపడ్డారు కేటీఆర్. ఫార్మాసిటీ పేరుతో భూముల చెర.. ఫోర్త్ సిటీ పేరుతో సీఎం కుటుంబ రియల్ వ్యాపారం చేస్తుందని వివరాలు 2లో

# సునీత విజయాల పట్ల భారత్ గర్విస్తోంది



- నీవు క్షేమంగా తిరిగి రావాలని కోరుకుంటున్నాం
- భారత్‌లో పర్యటించాలని ఆకాంక్షిస్తున్నాం
- సునీతా విలియమ్స్‌కు మోడీ లేఖ

**న్యూఢిల్లీ,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ కొన్ని నెలల ఎదురుచూపుల తర్వాత పుడమికి తిరిగి వస్తున్నారు.ప్రధాని మోదీ స్పందించారు. మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం అని సునీతకు లేఖ రాశారు. ఆమె సురక్షితంగా భూమిపైకి తిరిగిరావాలని, ఆరోగ్యంగా ఉండాలని మోదీ ఆకాంక్షించారు. సునీత సాధించిన విజయాల పట్ల 140 కోట్లమంది భారతీయులు గర్వంగా ఉన్నారని పేర్కొన్నారు. యూఎస్ పర్యటనకు వెళ్లినప్పుడు.. మీ గురించి అడిగి తెలుసుకున్నాను. మీరు వేలాది కి.మీ.దూరంలో ఉన్నప్పటికీ.. మా హృదయాలకు దగ్గరగా ఉన్నారు. మీ అంతరిక్షయాత్ర విజయం సాధించాలని మేమంతా కోరుకుంటున్నాం. మీరు తిరిగి వచ్చిన తర్వాత మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం. తన కుమార్తెలకు ఆతిథ్యం ఇవ్వడం పట్ల భారత్ సంతోషంగా ఉంటుందని మోదీ తన లేఖలో పేర్కొన్నారు. మార్చి ఒకటిన రాసిన లేఖను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఎక్స్ వేదికగా పోస్టు వివరాలు 2లో

# ఓటరు కార్డుతో ఆధార్ అనుంధానం

అధికారులతో కేంద్ర ఎన్నికల సంఘం కీలక భేటీ



**న్యూఢిల్లీ, 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఓటరు జాబితాల తయారీలో అక్రమాలు జరిగాయంటూ విపక్షాలు తీవ్రస్థాయితో విమర్శిస్తున్న వేళ కేంద్ర ఎన్నికల సంఘం కీలక సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆధార్‌తో ఓటరు కార్డు అనుసంధానంపై కీలక ప్రకటన చేసింది. ఆర్టికల్ 326, ప్రజాప్రాతినిధ్య చట్టం-1950, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే ఈ అనుసంధాన ప్రక్రియ చేపట్టనున్నట్లు- తెలిపింది. ఇందుకోసం యూనిక్ ఐడెంటి ఫికేషన్ అథారిటీ- ఆఫ్ ఇండియా, ఈసీ సాంకేతిక వివరాలు 2లో



# ఫోర్త్ సిటీ కాదు.. ఫోర్ బ్రదర్స్ సిటీ

- శంభీపూర్ వ్యాఖ్యలపై మండిపడ్డ శ్రీధర్ బాబు

**హైదరాబాద్,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ ఎంఎల్‌సి శంబిపూర్ రాజు, మంత్రి శ్రీధర్ బాబు మధ్య మాటల యుద్ధం నెలకొంది. శాసన మండలిలో ఎంఎల్‌సి శంబిపూర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కడుతోంది ఫోర్త్ సిటీ కాదు అని, ఫోర్ బ్రదర్స్ సిటీ- అని శంభీపూర్ రాజు అనడంతో శ్రీధర్ బాబు ఊగిపోయారు. సభలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని బాబు వివరాలు 2లో

# పదేళ్లుగా దేవాదుల నిర్లక్ష్యం

- చర్చల లేని రోజే కెసిఆర్ వచ్చి వెళతారు
- మామూలు రోజుల్లో సభను ఎదుర్కొనే ధైర్యం లేదు
- దేవాదుల పంపులను ప్రారంభించిన మంత్రులు



**వరంగల్,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత పదేళ్ల దేవాదులను నిర్లక్ష్యం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. వైఎస్సార్ ఉన్నప్పుడే దేవాదుల ఫేజ్ 1 పూర్తయిందన్నారు. మూడో ఫేజ్ పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. దేవాదుల పంప్ హౌస్ ఫేజ్ 3 లో భాగంగా నిర్మించిన మోటార్లను మంత్రులు ఉత్తమ్, పొంగులేటి ఆన్ చేశారు. ఒక మోటార్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పొంగులేటి.. వివరాలు 2లో

# హైకోర్టును తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు కోటి జరిమానా



**హైదరాబాద్,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక సంచలన తీర్పు వెల్లడించారు. హైకోర్టును తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా విధిస్తూ సంచలన తీర్పునిచ్చారు. ప్రభుత్వ భూములకు సంబంధించిన కేసు వివరాలు 2లో

# డికె అరుణ ఇంట్లో చొరబడ్డ వ్యక్తి అరెస్ట్




2లో

# తాగునీటి సరఫరాలో సంక్షోభం లేదు

- శాసనమండలిలో మంత్రి సీతక్క వెల్లడి



**హైదరాబాద్,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రస్తు తం తాగునీటి సరఫరాలో ఎలాంటి సంక్షోభం లేదని మంత్రి సీతక్క తెలిపారు. నీటి సరఫ రాకు ఆటంకం ఏర్పడితే ప్రత్యామ్నాయం ఏర్పా ట్లు చేశామని స్పష్టం చేశారు. మంగళవారం శాసన మండలిలో ఆమె మాట్లాడారు. భూగర్భ జలవనరులను కూడా సిద్ధంగా ఉంచామని, నీటి సరఫరాను అనునిత్యం పరిశీలిస్తున్నామని, నీటి సమస్యలపై ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబర్ కూడా ఏర్పాటు- చేశామని వివరించారు. వేసవిలో నిరంతరం వివరాలు 2లో

PCW తెలుగు దినపత్రిక

బుధవారం 19 మార్చి 2025

# నేడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

## - అంతకు ముందే కేబినేట్‌లో చర్చించి ఆమోదం



హైదరాబాద్,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్): తెలంగాణలోని కాంగ్రెస్.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టనుంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో బుధవారం ఉదయం 11.14 గంటలకు ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్‌ను ముందుగా కేబినేట్ ఆమోదించాల్సి ఉంటుంది. దీంతో ఉదయం 9.30 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కానుంది. అసెంబ్లీ కమిటీ హాలులో మంత్రివర్గ సమావేశమై బడ్జెట్‌కు ఆమోదం తెలుపనుంది. అనంతరం బడ్జెట్ కాపీలతో భట్టి విక్రమార్క అసెంబ్లీకి చేరుకోనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది రెండో బడ్జెట్ కావడం విశేషం. బడ్జెట్‌లో ఎలాంటి నిర్ణయాలు ఉండబోతున్నాయని రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ఏ పథకానికి ఏ మేరకు కేటాయింపులు ఇవ్వబోతున్నదనేది ఆసక్తిగా మారింది. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రంలోని ప్రాజెక్టుల విషయంలో కీలక ప్రకటనలు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఓటరు కార్డుతో ఆధార్ అనుంధానం

(మొదటి పేజీ తరువాయి)

నిపుణుల మధ్య త్వరలోనే చర్చలు ప్రారంభం అవుతాయని ఓ ప్రకటనలో పేర్కొంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, కమిషనర్లు సుఖ్‌బిర్ సింగ్ సందు, వివేక్ జోషీలు మంగళవారం కేంద్ర హోంశాఖ కార్యదర్శి, లెజిస్లేచర్ కార్యదర్శి, ఎలక్ట్రానిక్స్, ఐటీ- శాఖ కార్యదర్శి, యూఐడీఏఐ సీఈవోతో పాటు- ఈసీ సాంకేతిక నిపుణులతో సమావేశమై చర్చించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం.. భారతీయ పౌరులకు మాత్రమే ఓటు- హక్కు ఉంటు-ంది. అయితే, ఆధార్ కేవలం వ్యక్తి గుర్తింపును మాత్రమే నిర్ధారించగలిగే పత్రం. అందువల్ల ఓటర్ల గుర్తింపు కార్డు (ఊఒఈ)ని ఆధార్‌తో అనుసంధానించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 326, ప్రజాప్రాతినిధ్య చట్టం-1950లోని సెక్షన్లు 23(4), 23(5), 23(6) నిబంధనలు, 2023లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా చేయాలని ఈ భేటీ-లో నిర్ణయించారు. ఇందులో భాగంగా యూఐడీఏ, ఈసీ -టె-క్నికల్ నిపుణుల మధ్య చర్చలు త్వరలోనే ప్రారంభం కానున్నాయని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది.

# ఫోర్త్ సిటీ కాదు..ఫోర్ బ్రదర్స్ సిటీ

(మొదటి పేజీ తరువాయి)

హితవు పలికారు. శాసన సభలో ఇంతకంటే దారుణంగా మాట్లాడుతున్నారని శంబిపూర్ వివరణ ఇచ్చారు. వేరే సభ విషయాలు ఈ సభలో అనవసరమని ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అనడంతో ఈ అంశం సద్దుమణిగింది.

# హైకోర్టును తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు కోటి జరిమానా

(మొదటి పేజీ తరువాయి)

ఒకటి హైకోర్టు వద్ద పెండింగ్‌లో ఉంది. అయితే ఆ విషయాన్ని దాచిన పిటిషనర్ మరో బెంచ్ వద్ద కొత్త పిటిషన్ వేసి ఆర్డర్ తీసుకున్నాడు. ఈ విషయం ధర్మాసనం దృష్టికి రావడంతో జస్టిస్ నగేశ్ ఆగ్రహించారు. ఉన్నత న్యాయస్థానాన్నే తప్పుదోవ పట్టిం చడంపై మండిపడ్డారు. ఓ పిటిషన్ పెండింగ్‌లో ఉండగా మరో బెంచ్ వద్ద రిట్ పిటిషన్ ఎలా వేస్తారంటూ ధ్వజమెత్తారు. ఈ మేరకు పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా విధించారు. కాగా, ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడే వారికి ఈ తీర్పు ఓ చెంప పెట్టు లాంటిదని పలువురు చర్చించుకుంటున్నారు. మరోవైపు జస్టిస్ నగేశ్ ఇచ్చిన తీర్పు ఇప్పుడు సంచలనంగా మారింది.

# ట్రిపుల్ ఆర్‌తో హైదరాబాద్‌కు మహర్దశ

## - రోడ్ల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెల్లడి

**హైదరాబాద్,18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం అలైన్ మెంట్ చేసి కేంద్రానికి పంపుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఆర్ఆర్ఆర్ గురించి కేంద్రమంత్రి గడ్కరీతో పలుమార్లు చర్చలు జరిపామని అన్నారు. ఆర్ఆర్ఆర్ పూర్తయితే హైదరాబాద్ రూపురేఖలు మారిపోతాయని చెప్పారు. వాళ్ల మాదిరిగా తమకు రోడ్లు అమ్ముకునే అలవాటు లేదని బిఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. భూసేకరణకు సంబంధి ంచి సహకరించాలని కోరుతున్నానని వెల్లడించారు. భూములకు మార్కెట్ ధర ప్రకారం చెల్లింపులు చేస్తామన్నారు. అధికారులపై దాడులు చేయించి అభివృద్ధిని అడ్డుకోవద్దని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హెచ్చరించారు. కేంద్రమంత్రి గడ్కరీని పలుమార్లు కలిసి చర్చించామని, మరో రెండు నెలల్లో అనుమతులు వస్తాయని అన్నారు. మూడు,నాలుగేళ్లలో దీనిని పూర్తి చేస్తామని అన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

సంతోషకరం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించాం. వెంటనే ఉత్తమ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించాం. మంత్రివర్గ ఉపసంఘం సూచన మేరకు షమీమ్ అక్తర్ కమిషన్ నియమించాం. కమిషన్.. ప్రజల నుంచి 8,681 ప్రతిపాదనలు స్వీకరించింది. కమిషన్ నివేదికను ఏ మాత్రం మార్చకుండా ఆమోదించాం. 59 ఎస్సీ ఉప కులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజించింది. 59 కులాలు ఇప్పటివరకు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసిందని సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. ఇక, ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది. దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతోంది. ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. బిల్లును ఎకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు నా కృతజ్ఞతలు. నేను ముఖ్యమంత్రిగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషం' అని అన్నారు. బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఎస్సీ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్ సిఫార్సు చేసిన ప్రకారమే 3 గ్రూపులతో ఎస్సీ వర్గీకరణ బిల్లును రూపొందించింది. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన 15 కులాలను గ్రూప్ 1లో చేర్చారు. మొత్తం జనాభాలో వీరి జనాభా 3.288గా ఉంది. వీరికి 1 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. మధ్యస్థంగా లబ్ధిపొందిన 18 కులాలను గ్రూప్ 2లో చేర్చారు. వీరి జనాభా 62.748గా ఉంది. వీరికి 9శాతం రిజర్వేషన్ కల్పించారు. కాస్త మెరుగైన ప్రయోజనాలు పొందిన 26 కులాలను గ్రూప్ 3లో వేశారు. వీరి జనాభా 33.963గా ఉంది. వీరికి 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఏ,బీ,సీ,డీ, కేటగిరీలుగా ఎస్సీ వర్గీకరణను చేసే అవకాశం లేదని కమిషన్ స్పష్టం చేసింది. ప్రభుత్వం.. కమిషన్ సిపార్సుతో పాటు- ఎపిరికల్ డేటాను దృష్టిలో పెట్టు-కుని న్యాయపర చిక్కులు రాకుండా ఉండేలా బిల్లును సిద్ధం చేసింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 1,38,78,078. వీరిలో మాదిగలు 67,02,609 ఉండగా.. మాలలు 55,70,244 మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం మాలల జనాభా కంటే మాదిగల జనాభా 11.3 లక్షలు ఎక్కువ. ఎస్సీల్లో కేవలం ఈ రెండు కులాల జనాభానే 80 శాతం వరకు ఉంటు-ందని ఓ అంచనా. అందరికీ కలిపి 15 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ఈ మొత్తం కోటాలో మాలలే ఎక్కువ లాభం పొందుతున్నారనే గొడవ దశాబ్దాల క్రితమే మొదలైంది. 1972 నుంచి మాదిగ వర్గానికి చెందిన నేతలు ముఖ్యమంత్రుల్ని కలుస్తూ వినతి పత్రాలు ఇస్తూ వచ్చారు. మంద క్రిష్ణ మాదిగ కూడా దీనిపై ఎప్పటినుంచో మాట్లాడుతున్నారు..' 1996 నాటికి మాదిగలు 18 వేల ఉద్యోగాల్లో ఉండగా, వాటిలో 80-90 శాతం నాల్గో తరగతి ఉద్యోగాలే. మరోవైపు, మాలలు అన్ని రకాలవీ కలిపి 72 వేల ఉద్యోగాల్లో ఉన్నారని అన్నారు.

# కమీషన్ల మీదనే కాంగ్రెస్ దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. ట్రిపుల్ ఆర్ పేరుతో పేదల భూముల ఆక్రమించుకుంటుందన్నారు. పేదలపై ప్రతాపం చూపిస్తూ.. పెద్దలతో ఒప్పందాలు కుదుర్చుకుంటుందన్నారు. నాడు మద్యం వద్దని చెప్పిన రేవంత్ రెడ్డి.. నేడు మద్యం ముద్దు అంటున్నారని పేర్కొన్నారు. ధరల సవరణ పేరుతో, కొత్త బ్రాండ్ల పేరుతో అక్రమ ఒప్పందాలు చేసుకుంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి.. వాటిపై ప్రశ్నించిన వారిని జైలుకు పంపిస్తున్నారని తెలిపారు. రైతుభరోసా రాదు.. రుణమాఫీ కాదు.. పంటలు కొనుగోలు చేయరు.. రూ.500 క్వింటాలు ధాన్యానికి బోనస్ బోగస్ అయింది.. తులం బంగారం ఇయ్యరు.. ఉద్యోగాలు వేయరు.. ఉద్యోగులకు పీఆర్సీ రాదు, డీఏలు ఇవ్వరు అని కేటీఆర్ మండిపడ్డారు. సత్యం వధ.. ధర్మం చెర బట్టిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశానికే దిక్సూచిగా ఎదిగిన తెలంగాణను.. 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధం పాతాళానికి తీసుకెళ్లారు. ఆర్థికశక్తిగా ఎదిగిన తెలంగాణను ఆగం చేసి బీద అరుపులు అరుస్తున్నారు. ఇది పాలన కాదు పీడన.. ఇది సర్కారు కాదు సర్కస్ కంపెనీ అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. **కాంగ్రెస్ పాలనలో రైతన్నలను వెంటాడుతున్న కష్టాలు..** కాంగ్రెస్ పాలనలో రైతన్నలను కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. సాగుకు సరిపడా విద్యుత్, నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రైతు రుణమాఫీ కాక, రైతు భరోసా నిధులు విడుదల కాకపోవడంతో అన్నదాతలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. ఈ పరిస్థితులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ముంచుకొస్తున్న ముప్పును ముందే హెచ్చరించినా.. ఈ తెలివిలేని కాంగ్రెస్ సర్కారు తలకెక్కలేదు అని కేటీఆర్ విమర్శించారు. కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షగట్టొద్దని మొత్తుకున్నా విషం తప్ప విషయం లేని ముఖ్యమంత్రి వినిపించుకోలేదు. కళ్ల ముందే పచ్చని పంటలు ఎండుతున్నాయని వ్యవసాయ శాఖ సమర్పించిన ప్రాథమిక నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని కేటీఆర్ పేర్కొన్నారు. ఓవైపు రుణమాఫీ కాక, పెట్టుబడి సాయం రాక అన్నదాత అల్లాడుతున్న సమయంలో గోరి చుట్టు మీద రోకలి పోటులా పంటలు ఎండటంతో రైతు బతుకు ఆగమైంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ కక్షగట్టి తెచ్చిన కరువు కాబట్టి రైతులను ఆదుకునే పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిదే. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కూడా జరుగుతున్న ఎండిన ప్రతి ఎకరానికి వెంటనే రూ.25 వేల నష్ట పరిహారం ప్రకటించి వెంటనే చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవాలని చూస్తే రైతులతో కలిసి కాంగ్రెస్ సర్కారు భరతం పడతాం అని కేటీఆర్ హెచ్చరించారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.

# తాగునీటి సరఫరాలో సంక్షోభం లేదు

(మొదటి పేజీ తరువాయి)

తాగునీటి కోసం రిజర్వాయర్ల నుంచి నీటిని సరఫరా చేస్తామని, నీటి సరఫరా అవసరాలకు 2024 జనవరి నుంచి ఇప్పటివరకు రూ.298 కోట్లు- మంజూరు చేశామన్నారు. 34 భారీ తాగునీటి సరఫరా పథకాల కోసం రూ.745 కోట్లు- కేటాయించామని, గ్రామాల్లో నీటి అవసరాల కోసం రూ.175 కోట్లతో ప్రతిపాదనలు పంపామని సీతక్క ప్రకటించారు.

# సునీత విజయాల పట్ల భారత్ గర్విస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఈ లేఖ పట్ల సునీత సంతోషం వ్యక్తంచేశారు. దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సునీతా విలియమ్స్, వ్యోమగామి బుచ్ విల్మోర్, మరో ఇద్దరు ఆస్ట్రోనాట్‌లతో కలిసి వారు భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు పుడమికి చేరుకుంటారని అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ప్రకటించిన విషయం తెలిసిందే. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. వారం రోజులకే తిరిగి భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమికి తిరిగొచ్చింది. నాటినుంచి సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌లోనే చిక్కుకుపోయారు. ఎట్టకేలకు వీరిరువురు తిరిగి భూమికి వస్తున్నారు. బుధవారం తెల్లావరుజామున వీళ్లు భూమ్మీదకు రానున్నారు. ఆమె ఆరోగ్యం బాగుండాలని దేశ ప్రజలు ప్రార్థిస్తున్నారని అన్నారు. తను అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు ట్రంప్‌ని కలిసినా.. లేదా బైడన్‌ని కలిసినా.. ఆమె ఆరోగ్యం గురించి విచారించినట్లు పేర్కొన్నారు. 140 కోట్ల భారతీయులు ఆమె సాధించిన ఘనతకు గర్వపడుతున్నారని తెలిపారు. ఆమె భర్త మైఖెల్ విలియమ్స్‌కి సునీతతో పాటు బుచ్ విల్‌మోర్‌కి కూడా ఆయన బెస్ట్ విషెస్ తెలియజేశారు.

# చిన్నచిన్న కేసుల్లో బెయిల్ నిరాకరణలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదని హితవు పలికింది. ఒక చిన్న కేసులో బెయిల్ కోసం దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. ఒక ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదు. ఇక్కడ నిజాలతో సంబంధం లేకుండా చట్టం అమలుచేసే సంస్థలు కొందరు వ్యక్తులను నిర్భందించేందుకు ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తారు. అలా చేయడం ఆమోదయోగ్యం కాదు. రెండు దశాబ్దాల క్రితం.. చిన్న కేసుల్లో బెయిల్ పిటిషన్లు హైకోర్టు, సుప్రీంకోర్టులకు చాలా అరుదుగా వచ్చేవి. ట్రయిల్ కోర్టు స్థాయిలో పరిష్కారం కావాల్సిన కేసులకు సంబంధించి బెయిల్ పిటిషన్ల విషయంలో అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడమనేది దిగ్భ్రాంతి కలిగిస్తోంది. దర్యాప్తు పూర్తయి ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటికీ నిందితుడి బెయిల్ పిటిషన్‌ను ట్రయల్ కోర్టు, గుజరాత్ హైకోర్టు తిరస్కరించాయి. మేజిస్ట్రేట్లు విచారించగలిగే కేసుల్లో బెయిల్ విషయాలను సుప్రీంకోర్టు ముందుకు తీసుకు రావడం దురదృష్టకరమని అభయ్ ఎస్ ఓకా అసహనం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని గురించి ప్రస్తావించడం ఇదే తొలిసారి కాదు. చిన్నచిన్న నేరాలకు సంబంధించిన కేసుల్లోను బెయిల్ మంజూరుచేయడంలో ట్రయల్ కోర్టులు, హైకోర్టులు మరింత ఉదారవాద వైఖరితో వ్యవహరించాలని సూచించింది.

# రిజర్వేషన్ల పోరాటానికి ముందుండి నాయకత్వం వహిస్తా...

## • తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్): బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు జరిగే పోరాటానికి ముందుండి నాయకత్వం వహిస్తానని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా, నిబద్ధతతో నిర్వహించిన కుల సర్వేను తప్పుబడితే బీసీలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని విడమరిచి చెప్పారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును శాసనసభ ఆమోదించిన నేపథ్యంలో రాష్ట్రంలోని ఆయా బీసీ సంఘాలు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. 2026లో జరిపే జన గణనలో కులగణన చేర్చాలని శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాం. మనం అందరం కలిసి కొట్లాడితే కుల గణనను ఎందుకు చేర్చరు. కొట్లాడితే తెలంగాణ రాలేదా? కొట్లాడితే దేశానికి స్వతంత్రం రాలేదా? కొట్లాడితే జన గణనలో కుల గణన ఎందుకు చేర్చరు. జన గణనలో ఒకసారి కులగణన చేర్చితే ఆ తర్వాత ప్రతి పదేళ్లకోసారి మరింత స్పష్టత వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కులగణన చరిత్రలో ఒక మైలు రాయిగా నిలుస్తుంది. ఈ ప్రక్రియలో భాగస్వాములం కావడం మాకు గర్వకారణంగా ఉంది. దీన్ని తప్పుబడితే బీసీలకు తీవ్ర నష్టం జరుగుతుంది. బలహీన వర్గాలు తమ హక్కుల సాధన కోసం చేసే పోరాటానికి పూర్తి మద్దతుగా నిలబడుతా. ఈ సర్వే పునాది లాంటిది. పునాదిలోనే అడ్డుపడితే మీకు మీరే అన్యాయం చేసుకున్న వారవుతారు. ముందు అమలు చేసుకుని తర్వాత అవసరాన్ని బట్టి సవరణలు చేసుకోవచ్చు. ఈ కుల గణన అందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాంటిది. కులం ముసుగులో రాజకీయంగా ఎదగాలని భావించే వారి ఉచ్చులో పడొద్దని హితవు చెప్పారు.

# పదేళ్లుగా దేవాదుల నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

గత ప్రభుత్వం కమిషన్ల కోసమే తాపత్రయపడింది కానీ.. ప్రాజెక్టును పట్టించుకోలేద న్నారు. సాగునీటి సమస్యకు గత ప్రభుత్వమే కారణమని విమర్శించారు. మిషన్ భగీరథ పేరుతో 39 వేల కోట్లు- ఖర్చు చేసినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. సమాధానం చెప్పాల్సి ఉంటది కాబట్టే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదన్నారు. చర్చ లేనిరోజునే కేసీఆర్ అసెంబ్లీకి వస్తారని ఎద్దేవా వేశారు పొంగులేటి. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదు.. అందుకే చర్చ లేని సమయంలో.. బడ్జెట్ చదివే సమయంలో అసెంబ్లీకి వచ్చిపోతున్నారని మండిపడ్డారు. ఇవాళ రాష్ట్రంలో ఉన్న నీటి ఎద్దడికి కారణం కేసీఆరే.. కేసీఆర్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసింది.. కమిషన్ల కోసం శిలా ఫలకాల కోసమే కొత్త ప్రాజెక్టులు తెచ్చారు.. దేవాదులను నిర్లక్ష్యం చేశారు ఆరోపించారు. ఇక, ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనుకున్న దాని కంటే రైతులు ఎక్కువ సాగు చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రైతుల పంటల ఎండిపోకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నాం.. బడ్జెట్ సమావేశాల కంటే రైతుల సమస్యలే ముఖ్యమని వచ్చాం.. ఎంత పొద్దుపోయినా పంపు ఆన్ చేసి వెళతాం.. నాటి ప్రభు త్వం దేవాదుల పూర్తి చేసి ఉంటే ÷తులకు ఈ స్థితి వచ్చేది కాదు అన్నారు. ఇక, అంచనా వ్యయం పెరగడానికి కూడా కేసీఆర్ నిర్లక్ష్యమే కారణం.. తాగునీరు, సాగునీరు సమస్యకు గత కేసీఆర్ సర్కారే కారణమని ఆరోపించారు. ఒక లిఫ్టుతో ఆపరేట్ చేసినా 60-70 వేల ఎకరాల ఆయకట్టు- కు ప్రయోజనం చేకూరేది.. యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నా రు. దేవాదుల ఆయకట్టుకు నీరందించడం సంతోషంగా ఉందన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. స్టేషన్ ఘన్ పూర్, జనగామ,పాలకుర్తి,పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల్లోని ఆయకట్టుకు నీరం దుతుందన్నారు. గత పదేళ్లుగా దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. మార్చి19 న దేవాదుల రావాలనుకున్నాం కానీ..బడ్జెట్ ఉండటంతో ఇవాళే వచ్చామన్నారు. హనుమకొండ జిల్లా దేవన్నపేట దగ్గర దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ, హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# డికె అరుణ ఇంట్లో చొరబడ్డ వ్యక్తి అరెస్ట్




హైదరాబాద్,మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్): భాజపా ఎంపీ డీకే అరుణ ఇంట్లో చొరబడిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని దిల్లీకి చెందిన అక్రమ్‌గా గుర్తించారు. అతడిని వెస్ట్ జోన్ డీసీపీ విజయ్‌కుమార్, జూబ్లీహిల్స్ పోలీసులు విచారిస్తున్నారు. ఎంపీ ఇంట్లోకి చొరబడేందుకు గల కారణాలను తెలుసుకుంటు-న్నారు. అక్రమ్ గతంలో హైదరాబాద్‌లోని పాతబస్తీ, దిల్లీలోని పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు- సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సీపీ సీవీ ఆనంద్ సోమవారం ఎంపీ ఇంటికి చేరుకుని వివరాలను సేకరించిన విషయం తెలిసిందే. ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 56లోని ఎంపీ నివాసంలోకి నిందితుడు ముసుగు ధరించి ఇంటి వెనుక నుంచి లోపలికి ప్రవేశించాడు. సీసీ కెమెరా వైర్లను కత్తిరించి, సుమారు గంట పాటు- ఇంట్లో తిరిగి అక్కడి నుంచి జారుకొన్నాడు. ఆమె కుమార్తె ఉదయం నిద్రలేచి చూసేసరికి ఇల్లంతా చిందరవందరగా ఉంది. వంట గది కిటికీ గ్రిల్ తొలగించడం గమనించారు. దీనిపై ఎంపీ డ్రైవర్ లక్ష్మణ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

## ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు

● రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అల్వాల కార్తీక్



హనుమకొండ, మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):కాకతీయ యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీ వద్ద యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అల్వాల కార్తీక్ మాట్లాడుతూ.. దేశంలో మొట్ట మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వమే ఎన్నడ లేనివిధంగా కానీ విని ఎరుగని రీతిలో రూ. 6000 కోట్ల రూపాయలతో ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకం(రూ. 5 లక్షల) కింద యువత యువకులకు నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించడానికి ఆర్థిక సహకారం అందించడానికి ఈ పథకం క్రింద ప్రతి లబ్ధిదారునికి రూ. 4 లక్షల వరకు ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని తెలిపారు. కావున తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులంతా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్టెడ కుమార్, కాంగ్రెస్ యువజన, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌరం రాహుల్, యువజన కాంగ్రెస్ నాయకులు ప్రభుదాస్, ఉదయ్, మధు, గుగులోతు శీను, నరేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ, పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లుకు అనుగుణంగా సీట్లు కేటాయించాలి

● మాదిగల హక్కుల కొరకు నిరంతరం పోరాడుతాం ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 9% రిజర్వేషన్ ఇవ్వడం హర్షణీయం- ఎంహెచ్‌పిఎస్ పక్షాన మాదిగల పక్షాన కృతజ్ఞతలు ● నామినేటెడ్ పదవులలో కూడా మాదిగలకు అవకాశం ఇవ్వాలి ● మాదిగ హక్కుల పరిరక్షణ సమితి(ఎంహెచ్‌పిఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ





హనుమకొండ, మార్చి 18(పీసీడబ్ల్యూ న్యూస్): మాదిగల రిజర్వేషన్ ప్రకారం రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల కు అనుకూలంగా ప్రత్యేక సీట్లు కేటాయించాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి(ఎం హెచ్ పి ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం మాదిగ హక్కుల పరిరక్షణ సమితి (ఎం హెచ్ పి ఎస్) ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని, మాదిగ హక్కుల పరిరక్షణ సమితి(ఎం హెచ్ పి ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ కేక్ కట్ చేసి స్వీట్ పంపించేశారు. ఈ సందర్భంగా మైస ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ.. మాదిగల హక్కులను సాధించే దిశగా కొన్ని దశాబ్దాల ఉద్యమ కాలంలో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి క్రియాశీలకంగా పనిచేసిందని, ఎం హెచ్ పి ఎస్ ఆవిర్భావం నుండి మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. ఎస్సీల రిజర్వేషన్ కోసం గల్లి నుండి ఢిల్లీ వరకు మాదిగ జేఏసీతో కలిసి కూడా పనిచేసి సంపూర్ణంగా విజయవంతం చేయడంలో ఎస్సీ ల వర్గీకరణ రిజర్వేషన్ సాధించడంలో ఎం హెచ్ పి ఎస్ క్రియాశీలకంగా పనిచేసింది అని అన్నారు. మాదిగలు దశాబ్దాల కాలం గా ఎస్సీల వర్గర్ల కోసం చేస్తున్న ఉద్యమాలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాదిగలకు 9% రిజర్వేషన్ అమలు చేయడానికి మాది హక్కుల పరిరక్షణ సమితి స్వాగతిస్తూ ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. గత ప్రభుత్వంలోని దళిత బంధం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ యొక్క పథకాన్ని అమలులో ఉంచాలన్నారు. మాది హక్కుల పరిరక్షణ సమితి ఎస్సీల వర్గీకరణ కొరకే కాకుండా అన్ని వర్గాల ప్రజల మేలుకొరకు ఎల్లప్పుడు వారితో అండగా ఉండి పోరాటం చేస్తుందన్నారు. గత డిసెంబర్ నెలలో జరిగినటువంటి గ్రూపు-2 గ్రూప్-3 ఉద్యోగ నియామకాల్లో ఎస్సీల రిజర్వేషన్ అమలు చేసి మరోసారి మాదిగల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబడాలి అన్నారు. ఎస్సీల వర్గీకరణ మాదిగ అమరవీరుల విజయమని, వారిని ఎప్పుడు స్మరించుకోవాలన్నారు. మాదిగ అమరుల విగ్రహాలు ట్యాంక్ బండ్ దగ్గర ఏర్పాటు చేయాలని ఎం హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ అన్నారు. నామినేటెడ్ పదవులలో కూడా మాదిగలకు అవకాశం ఇవ్వాలిఈ కార్యక్రమము లో మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు బొల్లికొండ వీరేందర్ గజ్జల మల్లేష్, పుల్ల రమేష్ ఎం హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు (వరంగల్ జిల్లా) వంతడుపుల అవినాష్ కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, కందుకూరి ప్రభాకర్ ఎం హెచ్ పి ఎస్ హనుమకొండ(జిల్లా ఇన్చార్జి), మందా ఆరోగ్యం సిలుముల రాజు బరిగల బాబు ఒసేపాక రవి, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలియజేసిన పసనూరి మనోహర్



హనుమకొండ, మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్): తెలంగాణ శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికివర్గీకరణ అమలుకు ఉప సంఘం చైర్మన్ రాష్ట్రమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలను అన్ని విధాలుగా ఎస్సీలను అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను అందించిన జస్టిస్ షమీం అక్తర్ కి మాదిగల తరఫున వకాలత్ పుచ్చుకొని, శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకి, బిల్ పాస్ అని ప్రకటించిన శాసనసభ స్పీకర్ ప్రసాద్ రావుకి శాసనసభలో ఉన్న ఎస్సీ ఎమ్మెల్యేలకు, అన్ని పార్టీల వారికి షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి, ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నాం..

● ఈ చట్టం బీసీల పోరాట మొదటి విజయం ● బీసీ రిజర్వేషన్ల పెంచుతూ చట్టం చేసిన సీఎంకు, బిల్లుకు మద్దతు పలికిన అన్ని రాజకీయ పార్టీలకు ధన్యవాదాలు ● బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



హనుమకొండ, మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్): బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రాజకీయ రిజర్వేషన్ లను 42% పెంచుతూ.. నిన్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం హర్షణీయమని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఒక ప్రకటన లో హర్షం వ్యక్తం చేశారు. ఈ చట్టం బీసీల మొదటి పోరాట విజయం అని, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు 42% పెంచుతూ చట్టం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ఇదే సమయంలో ఈ బిల్లు కు బేషరతుగా మద్దతు తెలిపిన బిఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ పార్టీల నేతలకు సమస్త బీసీ సమాజం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతు న్నామని ఆయన తెలిపారు. బీసీ బిల్లు ఆమోదం తదుపరి అమలు కోసం ఢిల్లీ కేంద్రంగా జరిగే పోరాటం పైన అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని వేణుగోపాల్ గౌడ్ కోరారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లుపై అసెంబ్లీలో ప్రసంగించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

● ఎస్సీ వర్గీకరణను కేంద్ర సర్వీస్ లలో అమలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఆదేశాలు ఇవ్వాలి

● మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



హనుమకొండ మార్చి 18 (పీసీడబ్ల్యూ న్యూస్): అసెంబ్లీ సమావేశాలలో భాగంగా మంగళవారం ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టిన నేపథ్యంలో వర్గీకరణ అంశంపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి అసెంబ్లీలో ప్రసంగించారు. ఎస్సీ వర్గీకరణపై ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఇచ్చిన తీర్పును వెంటనే దేశ వ్యాప్తంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర సర్వీస్ లలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ఆ దిశగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం దళితుల జీవితాలలో కొత్త వెలుగులు నింపే ప్రయత్నం చేస్తుందని అన్నారు. అలాగే జనాభా ప్రాతిపదికన షెడ్యూల్ కూలాల రిజర్వేషన్ 18శాతనికి పెంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. దళిత సామాజిక వర్గం మొత్తం కూడా కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అండగా నిలబడుతుందని వెల్లడించారు.

## మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు ఘన స్వాగతం



హనుమకొండ, మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్): హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్ మోటార్ల ప్రారంభోత్సవానికి రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, సాగునీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, తదితరులతో హెలికాప్టర్ ద్వారా దేవన్నపేటకు చేరుకోగా ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. దేవాదుల ప్యాకేజీ 3 లో భాగంగా నూతనంగా నిర్మించిన పంపు హౌస్ మోటార్లను ప్రారంభించేందుకు వచ్చిన రాష్ట్ర నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా దేవన్నపేటకు చేరుకోగా వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ గ్రోవర్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జి డబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, దేవాదుల అధికారులు పుష్పగుచ్చాలను అందించి ఘనంగా స్వాగతం పలికారు.

## ఎమ్మార్పీఎస్ చేపట్టిన 9వ రోజు రిలే నిరాహార దీక్షకు పరకాల జర్నలిస్టుల సంఘం మద్దతు



పరకాల, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్): షెడ్యూల్ కులాల వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగా పిలుపు మేరకు మంగళవారం పరకాల పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏక శంకర్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష సోమ వారంతో 9వ రోజుకు చేరుకుంది. దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులకు జర్నలిస్టుల సంఘం నాయకులు తమ మద్దతు తెలిపారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టినటు వంటి షెడ్యూల్ కులాల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి బిల్లు ప్రవేశపెట్టి బిల్లుకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే ఉద్యోగాల భర్తీ చేయాలని డిమాండ్ తో రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ఎంఆర్పిఎస్ రిలే నిరాహార దీక్షకు పరకాల మండల పరిధిలోని 'జర్నలిస్టుల సంఘం నాయకులు" మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘం నాయకులు దాసరి రమేష్, ఎండి నయీమ్ పాష తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెపాక భాస్కర్, మాదిగ మాదిగ విద్యా సమైక్య బొచ్చు నవదీప్ మాదిగ, ఏకు కృష్ణ మాదిగ, ఒంటేరు పరమేష్ మాదిగ, బొచ్చు రాకేష్ మాదిగ, బోట్లజాను మాదిగలు పాల్గొన్నారు

## పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు







కురవి, మార్చి 18(పి.సి.డబ్ల్యూ న్యూస్) : మండలం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు మంగళవారం రోజున వీడ్కోలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వహీద్, ఉపాధ్యాయులు శ్రీధర్, విజయ్ రాజ్ , లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, వెంకన్న ,నరసింహ చారి, మల్లికార్జున్, రవీందర్ ,ప్రేమ్ సాగర్, బాలాజీ, వీరభద్రం,విజయలక్ష్మి, శ్యామలాదేవి, రత్నమాల, పద్మలత, కళావతి , ఉదయమ్మ పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి: పూసల విష్ణు




కరీంనగర్ టౌన్ మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్): ఒంటిపూట బడులపై ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను ధిక్కరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పూసల విష్ణు కోరారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఒంటిపూట బడుల ఉత్తర్వులను ధిక్కరిస్తూ కొన్ని ప్రైవేటు పాఠశాలలు రెండు పూటలు బడులు నిర్వహిస్తున్నాయన్నారు. వాటిపైన చర్యలు తీసుకోవాలన్నారు.

## వాహనం అదుపుతప్పి యువకుడు మృతి



చిట్యాల, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని లక్ష్మీపూర్ తండా గ్రామం వద్ద సోమవారం అర్ధరాత్రి పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన పోతనవేన అజయ్ కుమార్(24) పనుల నిమిత్తం చిట్యాల మండలం వైపు వచ్చినట్లు చెప్పారు. ఈ క్రమంలో మండలంలోని ఒడితల గ్రామ ప్రధాన రహదారి నుండి భూపాలపల్లి మండలం మొరంచవైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా లక్ష్మీపూర్ తండా గ్రామం తన వద్ద బైక్ అదుపుతప్పి కిందపడటంతో గాయాలపాలయ్యాడు. గమనించిన స్థానికులు108 వాహనానికి కాల్ చేయగా. అంబులెన్స్‌లో భూపాలపల్లిలోని వంద పడకల ఆస్పత్రికి తరలించగా అప్పటికే అజయ్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారి ంచారు. మృతుడి తండ్రి వీరేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రవణ్ కుమార్ తెలిపారు.



## రైతుల సమస్యల పరిష్కారమే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రథమ ప్రాధాన్యత!



**హైదరాబాద్,మార్చి18(పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని,పెద్దలింగాపూర్ సాగునీటి కాలువ కోసం భూమి కేటాయింపు మరియు పనుల పూర్తి కోసం ?3.19 కోట్లు మంజూరు చేయడానికి నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆమోదం తెలిపారు. ఈ నిధుల మంజూరుకు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నిరంతర కృషి ప్రధాన కారణం. ఇది రైతులకు సాగునీటి లభ్యతను మెరుగుపరిచేందుకు సహాయపడుతుంది.

## నేటి నుంచి పాలిటెక్నిక్ దరఖాస్తుల స్వీకణ

### - టిజిపిఎ రాష్ట్ర అధికార ప్రతినిధి కిరణ్ కుమార్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సాంకేతిక, శిక్షణా మండలి నిర్వహించే పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పాలిసెట్ -2025 కు దరఖాస్తుల ప్రక్రియ ఈ రోజు నుండి ఏప్రిల్ పందొమ్మిదో తారీఖు వరకు జరగనుందని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబాల కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మే పదమూడో తేదీన పాలిసెట్ పరీక్ష నిర్వహించి, పన్నెండు రోజుల్లో ఫలితాలను సాంకేతిక శిక్షణా సంస్థ నిపుణులు వెలువరిస్తారని తెలిపారు. దరఖాస్తు రుసుము ఎస్సీ ఎస్టీలకు రూపాయలు 250గ ఇతరులకు రూపాయలు 500 గ సాంకేతిక విద్యా మండలి నిర్ణయించారు. దరఖాస్తు ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉంటే 080314045 49 నవంబర్లో సంప్రదించ గలరు. దరఖాస్తు చేసుకోవడానికి అన్ లైన్‌లో వెబ్ సైట్ ద్వార :https ://polycet.sbtet. telangana.gov.in%లో చేసుకోవచ్చు అని తెలిపారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచండి

### - జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ జిల్లా, మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచాలన్నారు, జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్ మొదటి అంతస్తు లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,ఏపీఓలతో కలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ( ఎన్ఆర్ఈజీఎస్ ) పనుల్లో వేగం పెంచి కూలీల సంఖ్య వంద శాతం హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, మార్చి 31 లోపు, జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో భాగంగా జరుగుతున్న పనులు కాలువ పూడికతీత, చెక్ డ్యాం నిర్మాణం, ఇంకుడు గుంతలు, తదితర అన్ని పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు,విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సాల్ టోప్పోడిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ఎంపీడీవోలు ఏపీ ఓలు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.







# రసమయి ఒళ్ళు దగ్గర పెట్టుకో, కోరివి అరుణ్ కుమార్...

- ఎమ్మెల్యే కవ్వంపల్లిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం.
- 6 కోట్ల అవినీతి నిరూపించే దమ్ముందా.
- అంబేద్కర్ విగ్రహం దగ్గర బహిరంగ చర్చకు సిద్ధమా..?
- జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ సవాల్




**కరీంనగర్,మార్చ్17(పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన ఆరోపణలను కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ తీవ్రంగా ఖండించారు.కరీంనగర్ లో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రసమయి బాల కిషన్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని తగిన శాస్తి చేయవలసి ఉంటుందని హెచ్చరించారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి పీహెచ్డీ చదివిన వ్యక్తికి ఎల్వోసీ మీద సీఎంఆర్ఎఫ్ మీద కనీస విషయ పరిజ్ఞానం లేకపోవడం బాధాకరమని, అసలు ఎల్వోసీలు ఏ ఆసుపత్రులకు ఇస్తారో తెలియని వ్యక్తి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఏ విధంగా పని చేశారో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు, ముఖ్యంగా నిమ్స్ లాంటి ఆసుపత్రులకు ఇచ్చే ఎల్ ఓ సి లలో ఎవరి ప్రమేయం ఉండదని నేరుగా ప్రభుత్వం నుండి ఆసుపత్రికి డబ్బులు వెళతాయి అన్న కనీస పరిజ్ఞానం లేని వ్యక్తి రసమయి బాలకిషన్ అని ఆయన అన్నారు. ఉన్నత విద్యావంతుడు డాక్టర్ అయిన కవంపల్లి సత్యనారాయణ మానకొండూరు ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటినుండి ఒక ఆరోగ్య ప్రదాతగా మారి కుల మతాలకతీతంగా వేల మందికి ఆసుపత్రి ఖర్చులకు ఎల్ఓసిలు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇప్పిస్తుంటే అది చూసి ఓర్వలేని రసమయి బాలకిషన్ వాటిలో కోట్ల రూపాయల కుంభకోణం జరుగుతుందని నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, వారు చేస్తున్న ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ పక్షాన బహిరంగ చర్చకు సిద్ధమని, రసమయి బాలకిషన్ కు దమ్ముంటే పూర్తి ఆధారాలతో సహా అలుగునూర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గరికి వచ్చి ఆయన ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణలను నిరూపించాలని సవాల్ విసిరారు. లేనిపక్షంలో అదే అంబేద్కర్ విగ్రహం దగ్గర ముక్కు నేలకు రాసి ఎమ్మెల్యేకి మరియు మానకొండూరు నియోజకవర్గం ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు జీడి రమేష్, మీసాల సాయిలు,దండి రవీందర్, అస్తపురం రమేష్, దుబ్బాసి కుమార్,సముద్రాల అజయ్, బోయినపల్లి చంద్రయ్య, మెరుగు సంపత్, అందే పరశురాములు, తంగేళ్ల కిరణ్, గాలి అనిల్ కుమార్, బత్తుల రాజకుమార్, అక్కపల్లి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసంతో దళిత గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

- జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్, ఎస్టీ సెల్ పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు..



**కరీంనగర్,మార్చి18(పీసీడబ్ల్యూ న్యూస్):** దళిత, గిరిజన సోదరులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 6000 కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం పేరుతో సంక్షేమ పథకాన్ని ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నేడు జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, ఎస్ టి సెట్ అధ్యక్షులు బానోతు శ్రావన్ నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు, హాజరైనారు. కార్యక్రమంలో భాగంగా నేతలు బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపిస్తూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కొరివి అరుణ్ కుమార్, బానోతు శ్రావణ్ నాయక్ మాట్లాడుతూ..జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడు లేని విధంగా కనీ విని ఎరుగని రీతిలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా దాదాపు 5 లక్షల మంది యువతకు స్వయం ఉపాధి కల్పించడానికి 6000 కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కరీంనగర్ జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు శ్రావణ్ నాయక్ ఆధ్వర్యంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమళ్ళ శ్రీనివాస్ తో కలిసి సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు.కొరివి అరుణ్ కుమార్, బానోతు శ్రవణ్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి వేల సంఖ్యలో ఉద్యోగ నియామకాలు చేపడుతూ నిరుద్యోగ యువతకు కూడా చేయూతను అందించే విధంగా 6000 కోట్ల రూపాయలతో రాజీవ్ వికాస పథకాన్ని ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి మరియు మంత్రులందరికి కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ జిల్లాలో నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ విభాగాల నాయకులు జీడి రమేష్, రంగా, ముదావత్ వినోద్, ప్రేమ్, దండి రవి, హస్త పురం రమేష్, సముద్రాల అజయ్, కిరణ్, రాజ్ కుమార్, గాలి అనిల్, మీసాల సాయిలు, తప్పట్ల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పెద్దలింగాపూర్ కాలువ నిర్మాణానికి నిధులు ఇవ్వాలి...

- ఈ దుస్థితికి గత ప్రభుత్వమే కారణమని విమర్శ
- అసెంబ్లీలో రైతుల గోడు వినిపించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**ఇల్లంతకుంట,మార్చ్18(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామ రైతుల ఆందోళనకు కారణమైన కాలువ సమస్యను వెంటనే తీర్చాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మంగళవారంనాటి సభలో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. పంట పొలాలు ఎండిపోకుండా కాలువ నిర్మాణం చేపట్టి నీరందించాలని పెద్దలింగాపూర్ రైతులు ఆందోళనలు చేపట్టారని,వారి సమస్యకు శాశ్వతంగా పరిష్కరించేందుకు వీలుగా అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న కాలువ సమస్యకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ ఆరోపించారు. రెండు పర్యాయాలు మానకొండూర్ నుంచి ప్రాతినిధ్యం వహించిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్దలింగాపూర్ రైతుల గోడును పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ఆడుడు, పాడుడు, ఎగురుడు, దునుకుడు, తిరుగుడుతోనే కాలం గడిపారే తప్ప దేనికీ పనికి రాలేదని ఆయన వ్యంగ్య విమర్శ చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పెద్దలింగాపూర్ రైతులు కోరుకుంటున్న కాలువ నిర్మాణానికి అవసరమైన 24 ఎకరాల భూమిని రైతుల నుంచి ఎందుకు సేకరించలేకపోయారని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో కాలువ నిర్మాణం కోసం భూసేకరణ చేయకుండా, అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించకుండా ఆ మాజీ ఎమ్మెల్యే ఇప్పుడు పెద్దలింగాపూర్ గ్రామ ప్రజలు, రైతులను ఉసిగొల్పి వారిచే ధర్నాలు చేయించడం విడ్డూరమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ తప్పిదాన్ని కప్పిపుచ్చి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంగా చూపించే ప్రయత్నం చేయడం అవమానకరమని ఆయన పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ పెద్దలింగాపూర్ రైతుల కాలవ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్వీకర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మానకొండూర్ నియోజకవర్గానికి బీఆర్ఎస్ కు చెందిన ఉద్ధండ నాయకులు ఒక వైపున హరీష్ రావు (సిద్దిపేట), మరో వైపున కేటీఆర్ (సిరిసిల్ల) ఉన్నప్పటికీ వారి హయాంలో అభివృద్ధికి నోచుకోలేదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. అంతకు ముందు ఆయన మానకొండూర్ కు ఒక హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని, హై లెవల్ బ్రిడ్జిల మంజూరులో తమకు చోటు కల్పించాలని ఆయన కోరారు.

# తెలంగాణలో ఉన్న అన్నిమున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో ఆస్తి పన్నులో వడ్డీ మాపి చేయాలనీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్.

- బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్




**కరీంనగర్,మార్చి18(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీలో ఆస్తిపన్నులపై ఉన్న వడ్డీ మాపి పథకాన్ని ప్రకటించాలని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ డిమాండ్ చేశారు.మంగళవారం రోజున నగరంలోని 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరానికి జిహెచ్ఎంసి పరిధిలోని ఇళ్లకు మాత్రమే వడ్డీ మాఫీ పథకాన్ని ప్రకటించిందని పేర్కొన్నారు. మిగిలిన మున్సిపాలిటీలు కార్పొరేషన్ లో కూడా ఈ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఆర్థిక సంక్షేమ పరిస్థితుల్లో మధ్యతరగతి సామాన్య ప్రజలు ఇంటి పన్నులు కట్టేందుకు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వడ్డీ మాఫీ పథకాన్ని ప్రకటించాలని కోరారు. నగరంలో సామాన్యులు మధ్యతరగతి ఇంటి యజమానులపై ఒత్తిడి తీసుకొచ్చి ఇంటి పన్నులు వసూలు చేస్తున్న నగరపాలక అధికారులు లక్షల్లో బకాయిలు ఉన్న ప్రభుత్వ కార్యాలయాల నుంచి ఎందుకు వసూలు చేయడం లేదని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వ కార్యాలయం రావలసిన ఆస్తి పన్నులను వసూలు చేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు పన్నులు చెల్లించాల్సి ఉన్న సామాన్య మధ్య తరగతి యజమాన్యాలపై వడ్డీ మాఫీ పథకం వచ్చేవరకు ఒత్తిడి తీసుకురావద్దని కోరారు పకడ్బందీగా వసూలు చేసేందుకు ఆసక్తి చెబుతున్న అధికారులు ఆయా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు నగరంలో వీధి దీపాలు సరిగా వెలగడం లేదని పారిశుద్ధ్యం కూడా అంతంత మాత్రాగానే ఉందన్నారు వేసవికాలం ప్రారంభానికి ముందే పలుకానిలల్లో రోజు తప్పించే రోజు నీటి సరఫరా సాగుతుందని రానున్న రోజుల్లో మరింత సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. నగరపాలక సంస్థ చెందిన అధికారులు ఇంటి పన్ను వసూళ్ల విషయంలో పెట్టిన దృష్టి మౌలిక సదుపాయాల కల్పించడం విషయంలో కూడా దృష్టి సారించాలని కోరారు. ఇట్టి ప్రెస్మీట్లో బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆరె రవి గౌడ్ చేతి చంద్రశేఖర్ జెల్లోజి శ్రీనివాస్ ఇర్ఫాన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండెల్లి రాజకుమార్ఒడ్నాల రాజు సత్తినేని శ్రీనివాస్ నయీమ్ నర్సింగా రావు పాల్గొన్నారు.

# మంజీరా డ్యామ్‌లో ఈతకు వెళ్లి ప్రాణాలు కోల్పోయిన యువకుడు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** మంజీరా డ్యామ్ లో ఈతకు వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకున్న ఘటన సంగారెడ్డి మండలం కల్పగూరు గ్రామ పరిధిలో గల మంజీరా డ్యామ్ లో జరిగింది. సంగారెడ్డి రూరల్ ఎస్సై రవీందర్ తెలిపిన వివరాలు ప్రకారం ఆందోల్ స్వస్థలానికి చెందిన మ్యాతరి నరేష్ (30) కొద్ది కాలంగా తన భార్య దుర్గతో కలిసి ఇస్నాపూర్లో డ్రైవర్ గ పని చేస్తూ అద్దెకు నివాసం ఉంటున్నాడు.ఈ నెల పదహారున తోటి స్నేహితులతో కలిసి మంజీరా డ్యామ్ లో ఈతకు వెళ్ళారు. అప్పటికే తన నలుగురు స్నేహితులతో కలిసి మద్యం సేవించి ఉన్నారు ఈ క్రమంలోనే ఈతకు వెళ్లిన నరేష్ లోతైన నీటి ప్రవాహంలో ప్రమాదవశాత్తు చిక్కుకొని మృతి చెందారు. గజ ఈతగాళ్ల సహాయంతో రెండు రోజుల పాటు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం నరేష్ మృతదేహం లభ్యం కావటం తో పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టు మార్టం అనంతరం వారి కుటుంబ సభ్యుల కు మృతదేహాన్ని అప్పగించారు. నరేష్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# స్టేడియం ప్రభుత్వ భూమి కేసు మరోసారి వాయిదా వేసిన జిల్లా కోర్టు

● తాడూరి గగన్ కుమార్




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,మార్చి 18,(పిసిడబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండల పరిధిలోని సర్వేనెంబర్ 199/1 స్టేడియం మరియు అందులోని అంతర్భాగమైన స్మశానవాటిక స్థల విషయంలో భాగంగా ఈ రోజు ( ఏ ఎస్ 45/2023) జిల్లా కోర్టులో విచారణ జరిగినది. ఇందులో భాగంగా కోర్టులో కేసు నడుస్తుండగా పిటిషన్ దారులు న్యాయస్థాన ఆదేశాలను ఉల్లంఘిస్తూ స్టేటస్కో మైంటైన్ చేయకుండా నిర్మాణ పనులు జరుపుతున్నారని రెవిన్యూ మరియు జిహెచ్ఎంసి తరపు న్యాయవాదులు గౌరవ కోర్టు దృష్టికి తెలియజేస్తూ నిర్మాణ పనులు సంబంధించిన ఫోటోగ్రాఫ్స్...వెలసిన గుడిసెలు, కరెంట్ పోల్స్, ఇంటి నిర్మాణం కోసం నిర్మించే బేస్మెంట్ పనుల రుజువులతో కూడిన మరికొన్ని పత్రాలు మెమో రూపంలో జిల్లా కోర్టుకు తేది 11/03/2025 నాడే అందించగా అట్టి మెమో లో ఉన్న విషయాన్ని, లోయర్ కోర్ట్ రికార్డును పరిశీలిస్తూ గౌరవ జడ్జి జీపీ ప్రభుత్వం భూమి రక్షణ కై స్టేటస్కో ఎత్తివేయాలని వినిపించిన వాదనలు పూర్తిగా వింటూ ఇట్టి కేసును వచ్చే సోమవారానికి (తేదీ 24-03-2025) మరోసారి వాయిదా వేయడం జరిగింది. నేడు జిల్లా కోర్టులో జీపీ వాదనలు సంతృప్తి గా ప్రభుత్వ భూమి రక్షణకై ఉన్నాయని గుర్తు చేస్తూ సర్వే నంబర్ 199/1 స్టేడియం సంబంధించిన ప్రభుత్వ భూమి పై ఉన్న స్టేటస్కో వచ్చే సోమవారం అనగా 24/03/2025 నాడు ఎత్తివేస్తూ ఇట్టి భూమిని రక్షణకై తీర్పు వచ్చే అవకాశం ఉన్నదని తెలియజేస్తూ త్వరలోనే న్యాయం గెలుస్తుదన్న నమ్మకంతో ఉన్నామని తాడూరి గగన్ కుమార్జమ్మిగడ్డ స్మశానవాటిక పరిరక్షణ కమిటీ కన్వీనర్ అన్నారు.

# వర్గీకరణతోనే ఉద్యోగాలు భర్తీ చేయాలి: డాక్టర్ బివి రాఘవులు




**ఖమ్మం, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** గ్రూప్ 1,2,3, హాస్టల్ వెల్ఫేర్ ఉద్యోగాలలో తప్పకుండా ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డాక్టర్ బివి రాఘవులు అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ప్రస్తుతం తెలంగాణలో భర్తీ చేస్తున్న ఉద్యోగాలలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలనే డిమాండ్ తో మాదిగ విద్యార్థుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ఊటుకూరు రత్నాకర్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ పీజీ కళాశాల ఎదుట నిరసన దీక్షలు జరుగుతున్నాయి. ఈ దీక్షకు సంఘీభావంగా మంగళవారం హాజరైన రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.రాఘవులు మాట్లాడుతూ... ఉమ్మడి ఎస్సీ రిజర్వేషన్ల ఫలాలు అన్ని ఉప కులాలకు సమానంగా దక్కినప్పుడే రిజర్వేషన్ల సార్ధకత చేకూరుతుందని దాని కొనసాగింపుగానే మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్ళుగా ఎస్సి వర్గీకరణ న్యాయమైన పోరాటం జరిగిందన్నారు. ఆ పోరాట ఫలితంగానే సుప్రీంకోర్టు వర్గీకరణను సమర్థిస్తూ ఇచ్చిన తీర్పులో రాష్ట్రాలకు అధికారాన్ని కట్టబెట్టిందన్నారు. ఈ తీర్పు ఆధారంగా నేడు తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ ఫలాలు అందించుటకు చట్టాలు ఏర్పడుతున్నాయని, అయితే ఒకపక్క చట్టాలు చేస్తూనే మరో ప్రక్క తెలంగాణ లో ఉద్యోగాలు భర్తీ చేయడం అనేది కుట్ర తో కూడిన అంశమని దీనివల్ల ఉమ్మడి రిజర్వేషన్లలో లబ్ధి పొందిన కులాలే మళ్లీ లబ్ధి పొందే ప్రమాదం ఉందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్గీకరణ వచ్చేంతవరకు ఎటువంటి నోటిఫికేషన్లు ప్రకటిం చమని చెప్పటం పట్ల హర్ష వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా వర్గీక రణ చట్టం వచ్చిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపడితే షెడ్యూల్ కులాల అభ్యర్థుల కు ఎవరి వాటా ప్రకారం వారికి అవకాశాలు వస్తాయని గుర్తు చేశారు. ఈ దీక్షలో ఎంఎస్పి జాతీయ నాయకు డు వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ తడికమళ్ళ శేఖర్, డాక్టర్ మోదుగు శ్యాంబాబు, రాణి మేడం, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు సగ్గుర్తి శ్యాంబాబు, పడిశాల ప్రజ్యోష్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు, పీజీ, వ్యాయామ విద్యా కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అంటే రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుతుంది

● జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య



**చిట్యాల, మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలుగా కా వస్తున్న సందర్భంగా ఈ రాష్ట్ర ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను అమలుపరుస్తూ అందులో భాగంగానే రాహుల్ గాంధీ ఇచ్చిన మాట హామీ ప్రకారంగా ఈ రాష్ట్రంలో గత 35 సంవత్సరాల నుండి దండోరా ఉద్యమం ద్వారా మాదిగలు రిజర్వేషన్ పోరాట సమితి చేస్తున్న పోరాటం సందర్భంగాసుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర అసెంబ్లీలో ఇచ్చిన మాటకు మాదిగ.మాదిగ ఉపకులాలకు కట్టుబడి ఉండి రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి జయశంకర్ భూపాలపల్లి జిల్లా తరఫున ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవనీయులు పెద్దలు గండ్ర సత్యనారాయణ రావు అసెంబ్లీలో ఎస్సీ రిజర్వేషన్ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించినందుకు వారికి ఈ జిల్లా మాదిగల పక్షాన ఎంతో రుణపడి ఉంటామని మద్దతు పలికిన వారికి ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని అన్నారుమాట ఇస్తే మడమ తిప్పని కాంగ్రెస్ పార్టీ అని ఈరోజు రుజువు చేసిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రివర్యులు మన భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం రానున్న రోజుల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న రేవంత్ రెడ్డి కి ఈ నియోజకవర్గ ప్రజల కష్టాలే తమ వృత్తిగా భావించి నిరంతరం రోజుకు 18 గంటలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు

# పరకాల బస్టాండ్‌లో చలివేంద్రం ఏర్పాటు






**పరకాల, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల బస్ స్టేషన్ లో శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చలివేంద్రం (కూల్ వాటర్) కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరకాల బస్టాండ్ లోకి చుట్టుపక్కల మండలాల ప్రజలు నిత్యం విద్య వ్యాపార అవసరాల నిమిత్తం కోసం రవాణా చేస్తుంటారని, అందులో భాగంగా వేసవికాలం దృష్ట్యా ప్రజల దహార్తి తీర్చడానికి మా వంతు సహాయంగా చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. పరకాల పట్టణానికి చెందిన వైశ్య మిత్రులు అరుణ ఫర్టిలైజర్స్,పెస్టిసైడ్స్ , సీడ్స్ యజమాని- గందె వెంకటేశ్వర్లు, సంజయ్ మెడికల్స్ యజమాని నాగబండి సంజయ్, గంగా వాటర్ ప్లాంట్ యజమాని ఇమ్మడి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రజా సేవలో భాగంగా చలివేంద్రం ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా చలి వేంద్రము ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎండాకాలం మార్చి మాసం మండుటెండల్లో ప్రజల దాహార్తిని తీర్చే సదుద్దేశంతో తమ వంతు సహాయం అందించే దిశగా పరకాల బస్టాండ్ ఆవరణలో ప్రయాణీకులకు ప్రజలందరికీ చల్లని నీళ్లను అందించాలనే ఉద్దేశంతో మార్చి మాసం నుండి మే ఎండాకాలం పూర్తయ్యే వరకు చలివేంద్రమును నిర్వహిస్తామని తెలియ జేయడం జరిగినది. మానవసేవయే మాధవ సేవగా భావించి ఈ చలివేంద్రమును ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని ఎంతో సంతోషంగా ఉందని ప్రజల సహాయ సహకారాలతో దేవుని అనుగ్రహంతో రాబోయే కాలంలో మరింత ప్రజాసేవ చేయడానికి కృత నిశ్చయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల బస్ డిపో ఎస్ టీ ఐ.కృష్ణకుమారి, బస్టాండ్ ఇన్చార్జి సురేందర్, డిపో కంట్రోలర్ రమేష్,సి ఆర్ సి. తిరుపతి, విలేజి బస్సు ఆఫీసర్ సదానందం, బస్ డ్రైవర్లు కండక్టర్లు, ప్రయాణికులు పలువురు పాల్గొన్నారు.

# "కథాచంద్రిక" పుస్తకావిష్కరణ

● బాల రచయిత్రి కొల్లి చంద్రిక రాసిన కథల సంపుటి "కథాచంద్రిక"

● చంద్రికను అభినందించిన డిడి కస్తాల సత్యనారాయణ, జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు



**ఖమ్మం, మార్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** బాల రచయిత్రి కొల్లి చంద్రిక రాసిన కథల సంపుటి "కథా చంద్రిక" పుస్తకావిష్కరణ ఖమ్మం నగరం ఎన్ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కవి, రచయిత, విద్యావేత్త, జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ... కథలంటే మన జీవితంలోంచి చూసినవి, విన్నవి, గమనించినవి, రాయడమేనన్నారు. కథలు నైతిక విలువలను నేర్పుతాయని, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతాయని, బాల్యదశలోనే కథలు చదవటమే కాక, కథలు రాస్తున్న కొల్లి చంద్రికను, అందుకు ప్రేరణ కలిగించిన బాల సాహితీవేత్త కొంద్రు బ్రహ్మంను అభినందించారు. అదేవిధంగా మరొక ముఖ్యఅతిథిగా విచ్చేసిన షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ... షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ హాస్టల్లో ఉంటూ ఇంత మంచి పుస్తకాన్ని రచించడం పట్ల చిన్నారి చంద్రికను ఐదువేల రూపాయలతో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో మరింత గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. చంద్రిక రాసినా కథలు పుస్తక రూపంలోకి రావడానికి సహకరించిన, ప్రోత్సహించిన కొంద్రు బ్రహ్మం, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బాల సాహితీవేత్తలు గద్దపాటి శ్రీనివాస్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, వసతి గృహ సంక్షేమ అధికారులు ఎన్.విజయ, జి .వరలక్ష్మి, ఎం.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు కన్నెగంటి వెంకటయ్య, రాచమల్ల ఉపేందర్, షఫీ, వై.వి, హెచ్ఎం రాజేంద్రప్రసాద్, పుస్తక ప్రోత్సాహకులు, ప్రేరణ కలిగించిన కొంద్రు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# భూటాన్‌లో బౌద్ధానికి అంకురం వేసిన మహానీయుడి టెంపుల్ దర్శన



**భూటాన్, మార్చ్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర శాఖ ద్వారా సాగుతున్న భూటాన్ పర్యటనలో భాగంగా మంగళవారం ఆ దేశ రాజధాని తింపు సిటీలోగల 157అడుగుల గౌతముడి భవ్యమైన విగ్రహన్ని /టెంపుల్ ని సందర్శించారు. అయితే 15వ శతాబ్దంలో భూటాన్ దేశం అస్తవ్యస్తంగా ఉండేది. 16వ శతాబ్దంలో "టిబెట్ దేశం" నుంచి మహామేధావైన బౌద్ధ భిక్షువు జాబ్ డ్రంగ్ జేవాంగ్ నాంగ్గెల్ వచ్చి బౌద్ధ ధర్మానికి పురుడు పోశారు. ఆయనను రెండవ గౌతమ బుద్ధుడిగా భూటాన్ ప్రజలు నమ్ముతారు పూజిస్తారని తమ గైడ్ కుమారి తాశి వాంగ్మో తెల్పారు. 16వ శతాబ్దం కన్న ముందు అనైక్యతలో ఉన్న భూటాన్ జనాన్ని ఐక్యం చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అంతేగాకుండా దేశంలో రాజు మరియు మొనెస్ట్రీ బౌద్ధం కల్సి "డ్యుయల్ సిస్టం" రాజ్య పరిపాలన ఉండాలని బోధించారని, ప్రజల డ్రెస్ కోడ్ ను కూడా నిర్ధారించారు. నైతిక ఆర్ట్ ఆఫ్ లివింగ్ నేర్పుతూ మూఢనమ్మకాల్ని పారదోలిన హేతువాది. ఇక్కడి ప్రతికూల పరిస్థితుల్ని అధిగమించడానికి జాబ్ డ్రాంగ్ చాల కృషి చేశారు. శాంతి, కరుణ, మైత్రి, సత్యం, సమన్యాయం ఉన్న గొప్పధర్మం అంటూ బౌద్ధ ధర్మాన్ని ఇక్కడి ప్రజలు స్వచ్ఛాయుతంగా స్వీకరించారు. ఆయనకు "ఫౌండర్ ఆఫ్ భూటాన్" గా ప్రభుత్వం నుంచి గుర్తింపు ఉందని, దేశంలో సాంస్కృతిక విప్లవానికి నాంది వేసిన మహానీయుడని ఆమె తమ తెలుగు ప్రజలు వివరించారు. అట్టి టెంపుల్లో గౌతముడి జననం నుంచి మహా పరినిర్వహణ్ వరకు పిక్టోరియల్ రూపంలో అద్భుతంగా రూపొందించబడింది. అనంతరం భూటాన్ పార్లమెంట్, సుప్రీం కోర్టు, పోర్టల్, నేషనల్ జూ పార్క్, తింపు టౌన్ లను ఉపాసకులు ఆనందంతో తిలకించారు.

# సివిల్ సప్లై కమిషనర్ కలిసిన రైస్ మిల్లర్స్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్



**ములుగు జిల్లా, మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ లోని సివిల్ సప్లై కార్పొరేషన్ భవనంలో సివిల్ సప్లై కమిషనర్ డి ఎస్ చౌహాన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించినములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్, అనంతరం బాదం ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లాలోరైస్ మిల్లర్ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను సివిల్ సప్లై కార్పొరేషన్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా కమిషనర్ సానుకూలంగా స్పందించి నిబంధనలకు లోబడి రైస్ మిల్లర్లకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారని బాదం ప్రవీణ్ అన్నారు.

# జిల్లా కలెక్టరుని కలిసిన జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నూతన కార్యవర్గం



**జగిత్యాల, మర్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గం జిల్లా కలెక్టర్ మరియు స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా అధ్యక్షులు సత్య ప్రసాద్ ని మరియు అదనపు కలెక్టరు మరియు స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ఉపాధ్యక్షులు బి ఎస్.లత ని మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా లోని విద్యార్థులలో జాతీయ భావాలను , సామాజిక స్పృహను, సృజనాత్మకతను మంచి స్కౌట్ శిక్షణ ద్వారా పెంపొందించాలని, మన జిల్లా పిల్లలు జాతియ స్థాయి కి ఎదగాలని కోరుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ బీఎస్ లత తెలియజేశారు. జిల్లా భారత్ స్కౌట్స్ కమిషనర్ బియ్యాల హరి చరణ్ రావు, సెక్రటరి కొలగాని మధుసూదన్, జాయింట్ సెక్రెటరీ వుజగిరి జమున రాణి, ట్రైనింగ్ కమిషనర్ చంద నాగరాజు, కబ్స్ కమిషనర్ దొమ్మాటి వినోద్ గౌడ్ , స్కౌట్స్ మాస్టర్ మ్యాడం భూమారెడ్డి, చుక్క కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# కొమురయ్య భౌతికాయానికి నివాళులు

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, మర్చి 18,(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపురం మండల ఈనాడు సీనియర్ జర్నలిస్టు చలిగంటి కొమురయ్య ఉదయం గుండెపోటుతో మృతి చెందగా నర్సంపేట పట్టణంలోని వారి ఇంటి నివాసం వద్ద భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళు లర్పించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సుదీర్ఘకాలం పత్రిక వృత్తిలో నిబద్ధత కలిగిన సీనియర్ జర్నలిస్టును కోల్పోవడం బాధాకరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది. ఒడిస్ఎంఎస్ చైర్మన్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, పట్టణ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# విలేకరి కొమురన్నకు నివాళులు

- బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట మర్చి 18(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపురం మండల ఈనాడు సీనియర్ జర్నలిస్టు చలిగంటి కొమురయ్య ఉదయం గుండెపోటుతో మృతి చెందగా నర్సంపేట పట్టణంలోని వారి ఇంటి నివాసం వద్ద భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళు లర్పించిన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,నర్సంపేట రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు రాధారపు అశోక్,బీజేవైఎం నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, జిల్లా ఎస్టి మోర్చా నాయకులు బానోత్ రమేష్ నాయక్, మహిళ మోర్చా జిల్లా నాయకులు సూత్రపు సరిత, పట్టణ బీజేపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన చిన్నారెడ్డి

**వనపర్తి,మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):**హైదరాబాద్ నాంపల్లి కి చెందిన గణేష్ సింగ్ కు లక్ష రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును, హైదరాబాద్ చార్మినార్ కు చెందిన శ్రీరాములుకు 34,000/-రూ.ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో తాండూర్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులను అడ్డుకున్న రత్నాపూర్ గ్రామస్థులు



**రామగిరి: మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):**మంగళవారం రోజు రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ మేడిపల్లి శివారులో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు స్థల పరిశీలనకు వచ్చిన అధికారులను గ్రామస్థులు అడ్డుకున్నారు. కోకాకోలా కంపెనీ ఏర్పాటు చేయడానికి సుమారు 203 ఎకరాల భూమి అవసరం కాగా మంగళవారం కంపనీ ప్రతినిధులు కరీంనగర్ ఇండస్ట్రియల్ జోనల్ మేనేజర్ మహేశ్వర్ అధికారులు రాగా వారిని గ్రామ ప్రజలు రోడ్డుపై బైఠాయించి అధికారులను, పోలీసులను, కంపెనీ ప్రతినిధులను అడ్డుకున్నారు. తాము భూమిని ఇవ్వమని తేల్చిచెప్పారు. అధికారులకు, ప్రజలకు మధ్య తీవ్ర ఆందోళన కొనసాగింది. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరంగల్‌లో వ్యభిచార ముఠా గుట్టురట్టు

### - ఇన్‌స్టాగ్రామ్ వలలో మైనర్లు..



**వరంగల్:మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** మైనర్ బాలికలను వ్యభిచార ముఠాలోకి దింపుతున్న అరాచక గ్యాంగ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా యువతిని ప్రలోభపెట్టి, మద్యం-గంజాయికి బానిస చేయించి, నర్సంపేటలో అత్యాచారానికి పాల్పడ్డారని పోలీసుల విచారణలో వెల్లడైంది.పోలీసులకు బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రత్యేక దర్యాప్తుతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ముఠా సభ్యుల సంబంధాలు, విస్తృత నెట్‌వర్క్‌పై విచారణ కొనసాగుతోంది. ఇంకా ఎవరైన ఉన్నారా? ఇతర బాలికలు కూడా ఈ ముఠా బారినపడినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసుల దర్యాప్తు తర్వాత మరింత దారుణ నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది.ఈ ముఠాలో అబ్దుల్ అఫ్నాన్, శైలాని బాబా, మొహమ్మద్ అల్తాఫ్, మీర్జా ఫైజ్ బేగ్, లత, నవ్యలున్నారు. హిందూ యువతులను వినియోగించి మైనర్లను ట్రాప్ చేస్తున్నట్లు దర్యాప్తులో బయటపడింది.

## అధికారులను అడ్డుకొని నిరసన తెలిపిన గ్రామస్తులు

**మంథని, 18(పిసిడబ్ల్యూ న్యూస్):** రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధి మేడిపల్లి శివార్ లో గల ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు స్థల పరిశీలనకు వచ్చిన అధికారులను రత్నాపూర్ గ్రామస్తులు అడ్డుకొని నిరసన తెలిపారు. కోకో కోలా కంపెనీ ఏర్పాటుకు సుమారు 203ఎకరాల స్థలం అవసరం కానుండగా మంగళవారం రోజున కంపెనీ ప్రతినిధులు,కరీంనగర్ ఇండస్ట్రియల్ జోనల్ మేనేజర్ మహేశ్వర్, అధికారులు గ్రామంలో పర్యటించారు. కంపెనీ ఏర్పాటుకు మేము ఏ మాత్రం భూమి ఇచ్చే ప్రసక్తే లేదని వారు తేల్చి చెప్పారు.

## బీసీ రిజర్వేషన్ బిల్ ప్రవేశపెట్టిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంబరాలు



**జగిత్యాల, మర్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టి, ఆమోదం పొందిన సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, స్వీట్ల ను పంపిణీ చేశారు జగిత్యాల నియోజకవర్గ నాయకులు, బీసీ, ఇతర కుల సంఘాల నాయకులు, సభ్యులు, తదితరులు. మాట్లాడుతూ. అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి పొన్నం ప్రభాకర్ కి జగిత్యాల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ, ప్రజలకు సంక్షేమం అభివృద్ధి విశేష కృషి చేస్తున్న రాష్ట్రం దేశం లో తెలంగాణ రాష్ట్రం మాత్రమే నిరుద్యోగుల పక్షాన ఉండి గడిచిన ఏడాదిలో 50వేలపైన ఉద్యోగ నియామక పత్రాలు అందించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ రిజర్వేషన్ బిల్లు కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోదం తెలిపే వరకు ముఖ్యమంత్రి కి బీసీ ప్రజలు అండగా ఉండి కొట్లాడాలి. తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే బాధ్యత ముఖ్యమంత్రి గారు తీసుకున్నారు. అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం పొందడం చరిత్రలో ఒక మైలురాయి. ఎమ్మెల్యే సంజయ్ అన్నకు అన్ని విధాలుగా అండగా ఉండి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగులు యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం, మోర హను మండ్లు,కోల శ్రీనివాస్, మాజీ ఏ ఎం సి ఛైర్మెన్ గన్నె రాజీ రెడ్డి,మాజీ లైబ్రరీ డైరెక్టర్ చెట్ పల్లి సుధాకర్,శ్రీనివాస్ గౌడ్,మాజీ కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీలో భారీగా ఎంపికైన డఫోడిల్స్ విద్యార్థులు

- విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడమే ఎన్‌సీసీ లక్ష్యం
- టీజీ బెటాలియన్ కమాండెంట్ కల్నల్ రామదురై







**నర్సంపేట మర్చి 18,(పీసీడబ్ల్యూ న్యూస్):** విద్యార్థులకు విద్యతో పాటు, క్రమశిక్షణ,ఎన్ సి సి లాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అంటూ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ ను అభినందించిన ఎన్ సి సి అధికారులు.విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడమే ఎన్‌సీసీలక్ష్యం అని ఎన్.సి.సి టీజీ బెటాలియన్ కమాండెంట్ కల్నల్ రామదురై అన్నారు.మంగళవారం నర్సంపేట పట్టణంలో డఫోడిల్స్ సి.బి.ఎస్. ఈ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎన్ సి సి ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా బెటాలియన్ కమాండెంట్ అధికారి కల్నల్ రామదురై ను పుష్ప గుచ్ఛంలతో ఘనంగా స్వాగతం పలికి విద్యార్థుల నియామక దేహ దారుఢ్య పరీక్షలు పరిశీలించి ఈ పరీక్షల్లో 17 బాలురు,8బాలికలు మొత్తం 25 మంది విద్యార్థులను ఎంపిక చేశారు ఈ సందర్భంగా కమాండెంట్ కల్నల్ రామదురై మాట్లాడుతూ.. ఎన్ సి సి విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని క్రమశిక్షణ, జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించి ఉత్తమ లక్షణాలు గలయువతను తయారు చేసేందుకు ఎన్ సి సి లో ఉపయోగపడుతుందని అన్నారు. ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగ పరచుకుంటే విద్యార్థుల భావి జీవితం బంగారు బాటఅవుతుందని అన్నారు. ఎన్ సి సి క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఇంకా ఎన్నో విషయాలు అలవాడుతాయని అన్నారు. దీని ద్వారా భవిష్యత్తులో ఏదైనా సాధిస్తాననే నమ్మకం పెరుగుతుందని అన్నారు. దేశం కోసం పని చేయాలన్న ఆలోచన కలుగుతుందని ఈ సర్టిఫికెట్తో భవిష్యత్లో ఉన్నత చదువులకోసం కాలేజీలో ప్రవేశాలకు తగు రిజర్వేషన్ ఉంటుందని,ఎన్ సి సి గూర్చి విధి విధానాలు గురించి సలహాలు సూచనలు చేస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులకు విద్యతో పాటు, క్రమశిక్షణ,ఎన్ సి సి లాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అంటూ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ ను,ఎన్‌సీసీ క్యాడెట్లగా ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బి హెచ్ ఎం సందీప్ బెటగిర్కర్,హవెల్దార్ మాక్బుల్ బాషా,ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజిముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు రీటా, హెచ్. ఆర్. డి విజయ లక్ష్మి,శశికల, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## యునైటెడ్ తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఫర్ మైనారిటీస్ - యునైటెడ్ (టీఈఏఎమ్) కమిషనర్ ఆఫ్ పోలీస్ కరీంనగర్ గౌస్ ఆలంతో ఏర్పాటు చేసిన సమావేశం...



**కరీంనగర్ టౌన్, మార్చి 18(పిసి డబ్ల్యూ న్యూస్):** ఈరోజు యునైటెడ్ (టీఈఏఎమ్) సభ్యులు కమిషనర్ ఆఫ్ పోలీస్ కరీంనగర్ గౌస్ ఆలం తో స్నేహపూర్వకంగా సమావేశమై కొత్తగా స్థాపించబడిన మైనారిటీస్ అసోసియేషన్ గురించి ఒక లేఖను సమర్పించారు. ఈ సందర్భంగా.. యునైటెడ్ టీఈఎమ్ రాష్ట్ర అధ్యక్షుడు పోలీస్ కమిషనర్ ను యునైటెడ్ టీఈఎమ్ లేవనెత్తిన సమస్యలను పరిగణనలోకి తీసుకుని పరిష్కరించాలని అభ్యర్థించారు, దీనిపై కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం యునైటెడ్ టీఈఎమ్ కు మద్దతు ఇస్తానని హామీ ఇచ్చారు, మరియు యునైటెడ్ టీఈఎమ్ కు తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ టేమ్స్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నిసార్ అహ్మద్, మహ్మద్ అకీల్ అహ్మద్, సయ్యద్ అసద్, మహ్మద్ మసూద్ అలీ, మహ్మద్ బషీర్ హుస్సేన్, షారుఖ్ ఖాన్, మహ్మద్ అమాన్ ఉల్లా హష్మి, అహ్మద్ పాషా, ఫహద్ ఉల్ అర్షద్ మరియు ఇతర ఆఫీస్ బేరర్లు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి మండల ప్రాథమిక ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**జగిత్యాల, మర్చి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** గొల్లపల్లి మండల కేంద్రంలో మంగళ వారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపీ సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని ఆరా తీశారు. ఆర్యోగ మహిళా కేంద్రంలో భాగంగా ప్రతి మంగవారం రోజున మహిళలకు ఉచితంగా అందించే వైద్య పరీక్ష లను థైరాయిడ్ క్యాన్సర్ ఆస్తమా వంటి పరీక్షలు ఎలా చేస్తున్నారో ఎన్ని చేస్తున్నారు డాక్టర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి ఆవరణలో ఉన్న పాత భవనాన్ని సందర్శించి పూర్తిస్థాయిలో శుభ్ర పరచాలని ఆసుపత్రి ఆవరణలోని వున్న పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసుధన్ జిల్లా వైద్య అధికారి ప్రమోద్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జయపాల్ రెడ్డి,తాసిల్దార్ వంరదన్ మండల వైద్యాధికారి శ్రీకాంత్, ఎంపిడిఓ రామ్ రెడ్డి, ఎంపీవో సురేష్ రెడ్డి, సూపర్వైజర్ నరేందర్, లత, రాము, రమేష్, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పొన్నంకు భాద్యత లేదా..?

- మహనీయుల చరిత్రను కనుమరుగు చేయకండి
- కరీంనగర్ మాజీ మేయర్ వై. సునీల్ రావ్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి 18(పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లాకు సింహాద్వారం,కూత వేటు దూరంలో ఉన్నటువంటి తిమ్మాపూర్ మండల కేంద్రం లో గల ఆర్ టిసి బస్టాండ్ ముందర నెలకొల్పిన మహనీయుల విగ్రహాలు తొలగించాలని గత 9 రోజులుగా రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నా కూడా స్పందించకపోవడం పై స్థానికుడు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు భాద్యత లేదా? అంటూ కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావ్ ఆగ్రహం వ్యక్తం చేసారు.పొలిటికల్ జేఏసి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలకు మద్దతుగా మంగళవారం బీజేపీ జిల్లా పార్టీ పక్షాన హాజరైన సునీల్ రావ్ సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ రాజ్యాం వ్యవస్థ కు మూలమైన అంబేద్కర్, తొలి ఉప ప్రధాని జగ్జీవన్ రాం ల విగ్రహాలను నెలకొల్పి రెండేళ్లు దాటుతున్నా కూడా అధికార పార్టీ నాయకులు నిర్లక్ష్యం వహించడం చాలా శోచనీయమన్నారు.మహనీయుల విగ్రహాలు నెలకొల్పడమంటే వారి చరిత్ర ను భావితరాలకు తెలపడమేనని అన్నారు.నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో చోట్ల మహనీయుకు సంబందించిన విగ్రహాలను పార్టీలకతీతంగా ఏర్పాటు చేసామని తెలిపారు. కానీ తిమ్మాపూర్ మండలం లో ఏర్పాటు చేసిన విగ్రహ విషయలో గత ఎమ్మెల్యే, అలాగే ప్రస్తుత ఎమ్మెల్యే ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ విగ్రహల ముసుగులు తొలగించడం లో అశ్రద్ధ వహించడం చాలా భాదాకరమన్నారు.ముసుగులు తొలగించాలని పార్టీలకతీ తంగా జేఏసి ఆధ్వర్యంలో పోరాటాలు చేయడం అభినందనీయమన్నారు. బీజేపీ పక్షాన పూర్తి తెలుపుతున్నామని ప్రకటించారు. ముసుగులు తొలగించడం లో స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పూర్తి భాద్యత తీసుకోవాలని పేర్కొన్నారు.ఎమ్మెల్యే పరిధిలోని అంశం కాదంటే మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేసారు.మాజీ సర్పంచ్ దన్నమనేని నర్సింగా రావ్,బొంతల కళ్యాణ్ చంద్ర,మాజీ జడ్పీటీసి ఎడ్ల జోగిరెడ్డి,బూట్ల శ్రీనివాస్, బీజేపీ నాయకులు చింతం శ్రీనివాస్,వేల్పుల రవీందర్,గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,గడ్డం అరుణ్, కామెర శ్రీనివాస్,నేదునూరి గంగరాజం,సముద్రాల లక్ష్మణ్,ఉప్పులేటి రాజు,కామెర వెంకటేష్ లు సంఘీభావం ప్రకటించగా,జేఏసి నాయకులు సుగుర్తి జగదీశ్వరాచారి,మాతంగి శంకర్,దుంద్ర రాజయ్య, వంతడుపుల సంపత్,కనకం రాములు,బోయిని కొమురయ్య,మేడి అంజయ్య,పార్నంది జలపతి,ఎలుక అంజయ్య,సంగుపట్ల మల్లేశం,కోయడ మురళి,వేల్పుల మల్లయ్య,బుర్ర శ్రీనివాస్ గౌడ్,పిట్టల మహేష్, సునీల్ రెడ్డి,మల్లేశం గౌడ్,గొల్ల గణేష్,ఇనుకొండ సంపత్,పాములగారి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## కరీంనగర్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోటోకి పాలాభిషేకం

**కరీంనగర్ టౌన్, మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీలకు స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ప్రవేశపెట్టిన రెండు బిల్లులకు శాసన సభ ఆమోదం తెలపడంలో క్రియ శీలక పాత్ర పోషించి ప్రతిపక్ష పార్టీ నేతలతో మద్దతు తెప్పించి తన సత్తా చాటుకున్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లో ఇచ్చిన మాట మేరకు, అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నీ దృష్టిలో పెట్టుకొని ఎవరు ఎంతనో వారికి అంత అనే నినాదం ఎత్తుకొని ఆ అమలు అయ్యే విధంగా తెలంగాణ నుండే దేశానికి రోల్ మోడల్ గా బిల్ ఆమోదం చెందేలా ముందు వరుసలో ప్రయాణం చేసి బడుగు బలహీన వర్గాల కోసం పాటు పడి ప్రతి ఒక్క పార్టీ నాయకుడిని వేడుకొని ముందు తరాల బాగుకోసం ముందు ఉండి పోరాటం చేసిన. పొన్నం ప్రభాకర్ పాత్రను కొనియాడుతూ యువజన కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గం అధ్యక్షులు పంజాల కృపాసాగర్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఘనంగా పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మాడుగుల ప్రవీణ్, జాప శ్రవణ్, సిటీ అధ్యక్షులు ఉప్పరీ విశాల్, రూరల్ మండల అధ్యక్షులు గట్టు ప్రశాంత్, కొత్తపల్లి మండల అధ్యక్షులు కొక్కు సందీప్, బుస ప్రశాంత్, ప్రేమ్ నాయక్, సుదీప్, భరత్ తదితరులు పాల్గొన్నారు..



# దేవాదుల ఫేజ్ 1,2,3లను పూర్తి చేయడానికి

# రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

• పంపు హౌస్ మోటార్ల స్విచ్ ఆన్ ప్రక్రియను వేగవంతం • రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హనుమకొండ, మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** దేవాదుల ఫేజ్ 1,2,3లను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాగునీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం దేవన్నపేట శివారులోని జె. చొక్కా రావు దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్-3, ప్యాకేజ్ -3 భాగంగా నూతనంగా నిర్మించిన దేవన్నపేట పంప్ హౌస్ మోటార్లను రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పంప్ హౌస్ లోని మోటార్లను రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధి కారులు పరిశీలించారు. దేవాదుల పంప్ హౌస్ కు సంబంధించిన ఫేజ్ 1, 2, 3లకు సంబంధించిన వివిధ అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర సాగునీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్టు ఫేజ్ 3 కింద పంప్ హౌస్ పనుల పురోగతిపై సమీక్ష, పంపు హౌస్ మోటార్ల స్విచ్ ఆన్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. వాస్తవానికి పంపు హౌస్ మోటార్ల స్విచ్ ఆన్ ప్రారంభ కార్యక్రమం బుధవారం జరగాల్సి ఉందన్నారు. అసెంబ్లీలో బడ్జెట్ సమావేశం, కేబినేట్ సమావేశాలు బుధవారం ఉండటంతో పంపు హౌస్ మోటార్ల స్విచ్ ఆన్ ప్రక్రియను పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. ఎంత రాత్రి అయినా మోటార్ల స్విచ్ ఆన్ ప్రక్రియ పూర్తయిన తర్వాతనే హైదరాబాద్ కు తిరిగి ప్రయాణమౌతా మన్నారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తిస్థాయిలో ఫేజ్ 1,2,3లను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఇటీవల కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ని కలిసినట్లు చెప్పారు. దేవాదుల లాంటి ప్రాజెక్టులకు బ్యాలెన్స్ ఫండ్ ను ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో సరైన విధంగా డాక్యుమెంటేషన్ అసంపూర్తిగా ఉందన్నారు. డాక్యుమెంటేషన్ పూర్తి చేసి బ్యాలెన్స్ ఫండ్ను కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో ప్రాజెక్టు పూర్తి చేసేందుకు దోహదపడుతుంద న్నారు. దేవాదుల ఆయకట్టు కింద వివిధ కారణాల చేత సాగుకు ఇబ్బందులు ఎదురవుతున్న సమాచారం తమకు అందడంతో ఇక్కడికి ఇంత తొందరగా రావాల్సి వచ్చింది అన్నారు. పంటల సాగులో రైతులను తప్పనిసరిగా ఆదుకోవాలని ఉద్దేశంతో ఇక్కడి పంప్ హౌస్ ఆన్ చేయడం ద్వారా నీటిని అందించేందుకు వచ్చామన్నారు. అందుకే ఇక్కడికి వచ్చి అధికారులతో సమీక్ష నిర్వహించి స్విచ్ ఆన్ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఈరోజు వచ్చామన్నారు. సాగునీటిపారుదల, సంబంధిత కంపెనీ అధికారులను సమన్వయం చేసి ఎంత రాత్రి అయినా స్విచ్ ఆన్



అయిన తర్వాతనే హైదరాబాద్ కు తిరిగి వెళ్తామన్నారు. ఇక్కడి పంపు హౌస్ లోని ఒక్క పంపును ఆన్ చేయడం ద్వారా స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, జనగామ, కొంత భాగం వర్ధన్నపేట నియోజకవర్గాలలోని పంటలకు సాగునీరు అందించవచ్చన్నారు. క్షేత్రస్థాయిలో ఏ ఇబ్బందులు ఉన్నాయో ప్రత్యక్షంగా సమీక్షించేందుకు వచ్చినట్లు చెప్పారు. పరోక్షంగా చలి వాగు నీరు వదిలేయడానికి, పరకాల భూపాల్ పల్లి కి వదిలేయడానికి దోహదపడుతుందన్నారు. ఈ పంపును ఆన్ చేయడంలో సమస్య ఎదురయిందన్నారు. ఈ పంపును ఆన్ చేయడం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైతులను ఆదుకోవడం కోసం చర్యలు తీసుకునేందుకే ఇక్కడికి వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ పంప్ హౌస్ ద్వారా ప్రత్యక్షంగా స్టేషన్ఘన్పూర్, పాలకుర్తి జనగామ, పరోక్షంగా పరకాల భూపాల్ పల్లి, కొంత వర్ధన్నపేట నియోజకవర్గాలకు సాగునీరు అందించేందుకు ఇక్కడికి వచ్చామన్నారు. దేవాదుల ప్రాజెక్టు గత పదేళ్లుగా ఎందుకు పూర్తి కాలేదనే విషయం అందరికీ తెలుసునని అన్నారు. దేవాదుల ఫేజ్ 1,2,3ని పూర్తిగా సమీక్షించి హైదరాబాద్ నుండి వచ్చినట్లు పేర్కొన్నారు. అవసరమైన నిధులను కేటాయించి అన్ని ఫేజ్ లను పూర్తి చేయడానికి యాక్షన్ ప్లాన్ తో చర్చించబోతున్నట్లు తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. దేవాదులకు ప్రాజెక్టును దివంగత రాజశేఖరరెడ్డి 2004లో చుట్టారని అన్నారు. చుట్టారని. జల యజ్ఞంలో భాగంగా ఆనాటి ఉమ్మడి వరంగల్ జిల్లాలో గోదావరి నీటితో ఈ ప్రాంతాన్ని సశేషంలను చేసేందుకు వాదుల ఆనాటి ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. దేవాదుల ఫేజ్ 1 లో లక్షా నాలుగు వేల ఎకరాలు, ఫేస్ టూ 1,50,000 ఎకరాలు, పేజ్ 3లో మూడు లక్షల 50 వేల ఎకరాలు లక్ష్యంగా శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. దివంగత రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఫేజ్1 పూర్తయింది అన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్య ముఖ్యమంత్రులుగా ఉన్న అయంలో ఫేజ్ 2 పనులు ప్రారంభమయ్యాయి అని అన్నారు. విభజన తర్వాత దేవాదులు ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యమైందన్నారు. ఏఐబీపీలో చేర్చిన ఘనత రాజశేఖర్ రెడ్డికి దక్కిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వ హయంలోనే ఫేస్ త్రీ ని ప్రారంభించుకున్నామని అన్నారు. మళ్లీ ఇందిరమ్మ ప్రభుత్వం హయాంలోనే పేజ్ 3 పూర్తి చేయబోతున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధి, కార్యదీక్ష ఎలా ఉంటుందో స్పష్టంగా చూస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులపైనే పెట్టారని అన్నారు. ఉమ్మడి జిల్లా తో పాటు సూర్యాపేట, సిద్దిపేటలను ఆయకట్టు ద్వారా కొద్ది వాటి నిధులతో అద్భుతమైన ఈ కార్యక్రమం పూర్తి చేయవచ్చునే ఆలోచన లేని





కారణంగా దేవాదుల ప్రాజెక్ట్ ఆలస్యమైందన్నారు. గత ప్రభుత్వ హయాంలో దేవాదుల ప్రాజెక్ట్ నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సమీక్షిస్తున్నారని చెప్పారు. అనుకున్న ఆయకట్టు కంటే రైతులు ఎక్కువగా సాగు చేయడం వలన రెండో పంట సాగుకు రైతులకు నీటి ఇబ్బందుల్లో కలుగుతున్నాయని అన్నారు. ఎట్టి పరిస్థితులోనూ దేవాదుల ఫేజ్ 3 పంప్ హౌస్ ద్వారా నీరును అందించినట్లయితే 70వేల ఆయకట్టు పంటలను సురక్షితం చేయవచ్చని యుద్ధ ప్రాతిపదికన పంప్ హౌస్ మోటార్లను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. రైతులకు ఇబ్బంది కలగకుండా నీళ్లు అందించాలనే ఉద్దేశంతోనే బడ్జెట్ సమావేశాలు ఉన్నా ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ముందు రైతు శ్రేయ సు ముఖ్యమైన ఉద్దేశంతో దేవదూల మూడు ఫేస్ భారత్ మోటర్లను ఆనాటి ప్రభుత్వం అనాలోచితం నిర్ణయాల వలన దేవాదుల ప్రాజెక్ట్ పై నిర్లక్ష్యం జరిగిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య ఫలితంగానే తాగునీరు సాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. రాష్ట్రంలో పంటలు ఎండిపోవడానికి తాగునీటి సమస్యలు తలెత్తడానికి గత ప్రభుత్వ నిర్వాహమేనని అన్నారు. స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ.. దేవాదుల పంప్ హౌస్ మోటార్ల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు, రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. చివరి ఆయకట్టు వరకు వరకు పంటలను కాపాడాలని ఆలోచనతో దేవాదుల పంప్ హౌస్ మోటార్ల ప్రారంభోత్సవం చేశారని, ప్రత్యేక చొరవ తీసుకున్న మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర సీడ్స్ గ్రోవర్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి సాగునీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిడబుల్ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, దేవాదుల, సాగునీటి పారుదల, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాలయాపన చేయకుండా ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

• ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు 10 వ రోజు • ఎంఎస్పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ

**హనుమకొండ, మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎస్సీల వర్గీకరణకు త్వరగా చట్టబద్ధత కల్పించి మాదిగలకు న్యాయం చేయాలని ఎంఎస్పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో ఏకాశిల పార్కు వద్ద ఎక్కిల వర్గీకరణ కు చట్టబద్ధకం కల్పించాలని కోరుతూ చేస్తున్న రిలే దీక్షలు పదో రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నా మంద కుమార్ మాదిగ మాట్లాడుతూ ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపి చట్టబద్ధత కల్పించి ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరారు. ఎస్సీల వర్గీకరణ లేకుండా మాదిగలు ఉప కులాలు అన్ని విధాలా రిజర్వేషన్ ఫలాలు పొందకుండా నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ లో చేసిన ప్రకారం ఎస్సీల వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికే వర్గీకరణలు లేకుండా గ్రూప్ 1 2 3 ఫలితాలు ఇవ్వడం వలన మాదిగలు



తీవ్రంగా నష్టపోయారని ఆ యొక్క నియామకాలు చేపట్టే లోగా వర్గీకరణ అమలు చేసి గ్రూప్ కు సంబంధించిన నియామకాల్లో కూడా వర్గీకరణ అమలు చేసి మాదిగలకు న్యాయం చేయాలని అన్నారు. మంద కృష్ణ మాదిగ పిలుపు ఇచ్చేంతవరకు ఈ యొక్క దీక్షలను కొనసాగించాలా లేక విరమించాలనేది రేపు తెలియజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంద కృష్ణ మాదిగ గారి పెద్దన్న మంద ఇద్దయ్యా మాదిగ ,ఎంఎస్పి జాతీయ నేత వేల్పుల సూరన్న కాపు ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ ,ఎంవైఎస్ జాతీయ నాయకుడు చాతల్ల శివ మాదిగ ,ఎమ్మెస్ పి జిల్లా కార్యదర్శి తిప్పరపు మల్లేశం మాదిగ ,ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా ఇన్చార్జి మంద వర్ధన్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొక్క రాజేష్ మాదిగ ,మండల ప్రధాన కార్యదర్శి సిలువేరు బిక్షపతి మాదిగ , మండల ఉపాధ్యక్షుడు రేనుగుంట్ల రాజేందర్ మాదిగ , ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు జూపాక రాజు మాదిగ ,సింగారపు మధు మాదిగ ,వస్కుల దేవేందర్ మాదిగ ,రాజారపు దాస్ మాదిగ ,ఎర్ర రాము మాదిగ ,ఇమ్మడి రాజీవ్ మాదిగ,వస్కుల రాకేష్ మాదిగ, ఎర్ర వరదరాజు మాదిగ,రవి బొక్క రవి మాదిగ,కంచర్ల మధుకర్ మాదిగ,ఇమ్మడి సుందర్ మాదిగ,ఇమ్మడి ప్రవీణ్ మాదిగ,ఇమ్మడి నవీన్ మాదిగ,ఇమ్మడి నిరంజన్ మాదిగ పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ నీటి సమస్యల కోసం ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయండి

**కోరుట్ల మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** మిషన్ భగీరథ నల్లాలకు మోటర్ల ను బిగించడం వలన నీటి సమ స్యలు ఏర్పడుతున్నాయి.ఈ వేస వి కాలం మొదలైనప్పటి నుంచి మె ట్ పల్లి ప్రాంతంలో మిషన్ భగీరథ నల్లాల ద్వారా గతంలో లాగా నీరు సరిగా రావడం లేదు దీంతో మా కు టుంబాలకు నీరు సరిపోవడం లేదు కొంతమంది మిషన్ భగీరథ నల్లా లకు మోటర్లను బిగించడం వలన నీటి సమస్యలు ఏర్పడుతున్నాయి ఇట్లాగే నీటి సమస్యలు కొనసాగితే ఏప్రిల్ మే నెలలో స్కూళ్ల నుంచి వి ద్యార్థులు ఇంటికి రావడం వల్ల నీ టి వినియోగం ఎక్కువగా పెరుగు తాయి కాబట్టి మున్సిపల్ అధికా రులు మరియుమిషన్ భగీరథ అధి కారులు నల్లాలకు మోటార్లు ఎవ రు బిగించిన వారిపై చర్యలు తీసు కోవాలని మెట్ పల్లి పట్టణ ప్రజల కు మిషన్ భగీరథ నీటి సమస్యలు తీర్చగలరని మున్సిపల్ కమిషనర్ ను కోరారు.అట్లాగే నీటి సమస్యల కోసం మున్సిపల్ ఆధ్వర్యంలో (ఫి ర్యాదుల బాక్స్ ను ఏర్పాటు చేయ గలరని కోరడం జరిగింది.ఈ కార్య క్రమంలో గోరుమంతుల సురేందర్, కుర్మా దేవయ్య, సొమిడి మహేం దర్, తిరుపతి పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ చెకప్ నిర్వహించిన మున్సిపల్ కమీషనర్



**కోరుట్ల మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యా లయంలో పారిశు ద్ధ్య కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించి హెల్త్ చెకప్ చేసినారు.మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పారిశు ద్ధ్య కార్మికుల హెల్త్ చెకప్ చేయిం చడం జరుగుతుందని తెలిపినారు. పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని పారిశుద్ధ్య పని ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని తెలిపినారు.ఈ కార్య క్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పె క్టర్ రత్నాకర్,ఎన్విరాన్మెంట్ ఇంజ నీర్ విష్ణు, ముజీబ్, వైద్యులు డాక్ట ర్ వాణి,యు పి హెచ్ సి,ఏ అశోక్, డి.పవన్ కుమార్, బి.అనూష,బి. శారద, లాస్య, శంకర్, రాజేష్, రవి, రాజమణి పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఖనిలో యూత్ కాంగ్రెస్ సంబరాలు..!

- యువ వికాసం పథకంతో రాష్ట్ర సర్కార్ యువతకు పెద్దపీట..



**గోదావరిఖని:మార్చి 18(పిసిడబ్ల్యూ న్యూస్):**యూత్ కాంగ్రెస్ రామగుండం నియోజవర్గ అధ్యక్షుడు నాజీముద్దీన్ ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖని చౌరస్తాలో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్పోరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ హాజరై మాట్లాడుతూ... రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఆలోచనతో 6వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం ఫథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. స్వయం ఉపాధి కింద అసలైన, అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ పథకం ప్రయోజనం చేకూరాలని స్పష్టం చేశారు. జూన్ 2 వ తేదీన 5 లక్షల మంది లబ్దిదారులను ప్రకటిస్తారు. ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 4 నుంచి 5 వేల మందికి ఉపాధి కలుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రామగుండం నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ తిప్పారపు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు కౌటం సతీష్, టౌన్ ప్రెసిడెంట్ శివ, దిటి బాలరాజ్ కుమార్, ముస్తఫా, నాయిని ఓదెలు, గట్ల రమేష్, కొప్పుల శంకర్, బొమ్మక రాజేష్, చుక్కల శ్రీనివాస్, దాసరి సాంబమూర్తి, ధూళికట్ట సతీష్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



# విష్ణుప్రియ, టేస్టీతేజకు నోటీసులు



బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో పంజాగుట్ట పోలీసులు విచారణను వేగవంతం చేశారు. యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్న బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోటు చేస్తున్న టీవీ నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు సహా మంది పోలీసులు సోమవారం కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో పోలీసులు యాంకర్, బిగ్‌బాస్ ఫేమ్ విష్ణుప్రియ, యూట్యూబర్, కమెడియన్ టేస్టీ తేజకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో ఆదేశించారు. విచారణ తర్వాత మరికొందరికి సైతం విచారణకు రావాలని నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేసిన ఇతర వ్యక్తులపై సైతం పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్స్, టీవీ నటుల్లో పలువురిపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. యాంకర్లు విష్ణుప్రియ, శ్యామల, హర్షసాయి, ఇమ్రాన్ ఖాన్, టేస్టీ తేజ, కిరణ్ గౌడ్, రీతూ చౌదరి, సుప్రీత, సుధీర్, అజయ్, సన్నీ యాదవ్ పలువురిపై పలు సెక్షన్లతో పాటు యాక్టుల కింద కేసులు నమోదు చేశారు. ఇప్పటికే సేకరించిన యాప్స్ లింక్స్ ఆధారంగా పోలీసులు నోటీసులు జారీ చేస్తున్నట్లు సమాచారం.

# అత్యధికంగా పన్ను చెల్లించిన బిగ్‌బీ

బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. అత్యధిక పన్ను చెల్లిస్తున్న సెలబ్రిటీగా చరిత్రకెక్కాడు. 2024-2025 సంవత్సరానికి బిగ్ బీ అమితాబ్.. సుమారు 120 కోట్ల ఆదాయ పన్ను చెల్లించారు. పన్ను చెల్లింపుల్లో ఆయన షారూక్ ఖాన్, విజయ్‌లను దాటేశారు. గత ఏడాది షారూక్ ఖాన్ 92 కోట్ల ట్యాక్స్ చెల్లించారు. అయితే ఇప్పుడు ఆ రికార్డును బాలీవుడ్ నటుడు అమితాబ్ చెరిపేశారు. 82 ఏళ్ల ఆ స్టార్ నటుడు 2024-25 సంవత్సరానికి 120 కోట్ల పన్ను కట్టారు. కల్కి 2898 ఏడీ, వెట్టియాన్ చిత్రాల్లో అమితాబ్ నటనపై ప్రశంసలు కురిశాయి. బ్రాండ్ ఎండోర్స్‌మెంట్లతోనూ బిగ్ బీ ఆర్జన రెట్టింపు అయ్యింది. కౌన్ బనేగా కరోడ్‌పతి సీజన్ 16 ద్వారా కూడా ఆయన ఆదాయం పెరిగింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వార కూడా అమితాబ్ తన ఆదాయాన్ని పెంచుకున్నది. చిత్రాలు, టాప్ బ్రాండ్లకు ప్రమోటర్‌గా



అమితాబ్ అత్యధిక స్థాయిలో ఆర్జిస్తున్నారు. అయితే 2024-25 సంవత్సరానికి ఆయన సుమారు 350 కోట్లు ఆర్జించినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఫిల్మ్ ఇండస్ట్రీకి చెందిన వ్యక్తుల్లో అత్యధికంగా ఆర్జిస్తున్న ఆర్టిస్టుగా అమితాబ్ నిలిచారు. పన్ను చెల్లింపుల్లో దేశ ప్రజలకు అమితాబ్ రోల్‌మోడల్‌గా ఉంటాడని ఓ వ్యక్తి తెలిపారు. సెక్షన్ 84, కల్కి 2898 ఏడీ సీక్వెల్‌లో కూడా అమితాబ్ నటిస్తున్నాడు.

# అభినయకు కాబోయే భర్త విశాల్ కాదు..కార్తీక్



తమిళనాడుకు చెందిన అభినయ తెలుగు ప్రేక్షకులకి కూడా చాలా సుపరిచితం. అభినయ మొదటి తెలుగు సినిమా 2009లో వచ్చిన "నాడోడిగల్" మలయాళ సినిమాకు రీమేక్ అయిన "శంభో శివ శంభో". రవితేజ హీరోగా వచ్చిన శంభో శివ శంభో సినిమాలో అవకాశం దక్కించుకొని చాలా ఫేమస్ అయింది. అలానే సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో మహేష్ బాబు, వెంకటేష్ ల సోదరిగా కూడా నటించి ప్రశంసలు అందుకుంది. ఆమె నటనతో ఎంతోమంది ప్రేక్షకులను మెప్పించారు. కింగ్, దమ్ము, ధ్రువ, సీతా రామం, గామీ తదితర తెలుగు సినిమాలతో తెలుగు ప్రేక్షకులకి చాలా దగ్గరైన అభినయ .. మార్క్ ఆంటోనీ వంటి డబ్బింగ్ సినిమాలతోనూ తెలుగు ఆడియెన్స్ ని మెప్పించింది. అయితే కొద్ది రోజుల క్రితం అభినయ నిశ్చితార్థం చేసుకుంది. ఉంగరాలు మార్చుకొని, గుడిగంటలు కొడుతున్న ఫొటోని పంచుకుంది. దీంతో అభినయ పెళ్లి చేసుకోబోయే వ్యక్తి ఎవరు, ఆయన బ్యాక్‌గ్రౌండ్ ఏంటి అనే విషయాల గురించి ఆరాలు తీసారు. కొందరైతే విశాల్‌తో ఈ అమ్మడి వివాహం జరగబోతుందంటూ ప్రచారాలు చేశారు. కాని అభినయ కు కాబోయే భర్త పేరు కార్తీక్. కొద్ది రోజుల క్రితం ఇతని పుట్టిన రోజు సందర్భంగా ఇద్దరూ కలిసి దిగిన ఫొటోలను షేర్ చేసి అందరిలో ఉన్న అనేక అనుమానాలని పటాపంచలు చేసింది.కార్తీక్.. హైదరాబాద్‌కి చెందిన వ్యక్తి కాగా, ప్రముఖ బిజినెస్ మ్యాన్ అని తెలుస్తోంది. హైదరాబాద్‌లోనే అతను పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇక అభినయతో అతనికి 15 సంవత్సరాల నుంచే పరిచయముందని, ఇద్దరూ ప్రేమలో కూడా ఉన్న నేపథ్యంలో ఇప్పుడు పెళ్లి చేసుకోవాలని డిసైడ్ అయ్యారట. మరి పెళ్లి తేది ఎప్పుడు ప్రకటిస్తుందో చూడాలి. ఏది ఏమైన అభినయ పెళ్లి పీటలు ఎక్కుతున్ననేపథ్యంలో ఆమెకి ప్రముఖులు, నెటిజన్స్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.



# షారుఖ్‌ఖాన్‌తో సుకుమార్ సినిమా?

పుష్ప ది రూల్ సినిమాతో నేషన్ వైడ్ బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు సుకుమార్. అయితే ఈ ప్రాజెక్ట్ అనంతరం సుకుమార్ ఎవరితో సినిమా చేయబోతున్నాడా అని మూవీ లవర్స్ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ సినీ వర్గాల ప్రకారం సుకుమార్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్ రామ్ చరణ్‌తో '17' చేస్తాడని అంటుండగా.. మరోవైపు 'పుష్ప 3' కథ రాసే పనిలో ఉన్నడని టాక్ వినిపిస్తుంది. ఇదిలావుంటే.. ఈ రెండు కాకుండా మరో క్రేజీ పాన్ ఇండియా కాంబో తెరమీదకు వచ్చింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్ ఖాన్, దర్శకుడు సుకుమార్ కలిసి ఒక ప్రాజెక్ట్ చేయబోతున్నారని ప్రస్తుతం వార్తలు వైరల్ అవుతున్నాయి. వీరిద్దరు కలిసి ఒక పాన్ ఇండియా ప్రాజెక్ట్ కోసం చేతులు కలపబోతున్నట్లు సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే సుకుమార్ పేరు బాలీవుడ్‌లో మారుమోగడం ఖాయం. రూరల్ విలేజ్ బ్యాక్‌డ్రాప్ కథతో ఈ సినిమా రాబోతుండగా.. భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమాలో షారుఖ్ ఖాన్‌ను విలన్ పాత్రలో చూపించే ఆలోచనలో సుకుమార్ ఉన్నట్లు సమాచారం. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# మహేష్‌బాబు సినిమాలో ప్రియాంకచోప్రా క్యారెక్టర్ లీక్..?

దర్శకధీరుడు రాజమౌళి, మహేష్ బాబు కాంబోలో ప్రస్తుతం ఎస్ఎస్ఎంబీ29 అనే చిత్రం స్లో అండ్ స్టడీగా చిత్రీకరణ జరుపుకుంటుంది. ఒడిశాలో ఈ మూవీ షూటింగ్ జరుపుకుంటున్నట్టు తెలుస్తుండగా, అక్కడ షూట్ ప్రారంభించిన మొదటి రోజే ఓ వీడియో లీక్ అయింది. జక్కన్న తీసిన సీన్స్ అన్నీ లీక్ కావడంతో ఆయన షూటింగ్‌లో ఇప్పుడు చాలా స్ట్రిక్ట్ యాక్షన్ అమలు చేస్తున్నట్టు తెలుస్తుంది. అయితే తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఇందులో ప్రియాంక చోప్రా ముఖ్య పాత్ర పోషిస్తుండగా, ఆమెని నెగెటివ్‌గా జక్కన్న చూపించబోతున్నట్టు సమాచారం. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనేది ఇంకా అధికారిక ప్రకటన రాని నేపథ్యంలో ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. రాజమౌళి సినిమా అంటే ట్విస్ట్‌లు మాములుగా ఉండవు. ఏది చేసిన కూడా అది సంచలనమే అవుతుంది. ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ వార్తలలో నిజమెంత ఉందనేది తెలియాల్సి ఉంది. ఇక రాజమౌళి తన సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు కేవలం నటన, టెక్నికల్ అంశాల్లోనే కాకుండా సెట్ లో క్రమశిక్షణ మరియు పర్యావరణంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారనే విషయం మనకు తెలిసిందే. ఇది మరో సారి వెల్లడైంది. మహేష్ తో షూటింగ్ చేస్తున్న ఆ లోకేషన్ లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించారు. కఠిన నిబంధనలతో షూటింగ్ ఈ మూవీ సెట్ లో రాజమౌళి అమలు చేస్తున్నట్లు తెలుస్తుంది. హీరో మహేష్ బాబుకు ఇద్దరూ ప్రియాంక చోప్రా కు ఇద్దరు అసిస్టెంట్లకు మాత్రమే లొకేషన్లో పర్మిషన్ ఇవ్వగ మిగతా ఆర్టిస్టులకు ఒక్కొక్కరికి ఒక అసిస్టెంట్ మాత్రమే అనుమతిచ్చారట జక్కన్న. నిజానికి ప్రియాంక చోప్రా కు మేకప్ మరియు వ్యక్తిగత సహాయకులుగా దాదాపు 13 మంది ఉంటారు కానీ ఈ సెట్లో కేవలం ఇద్దరికీ మాత్రమే అనుమతి ఇవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ ఒడిశా లోని కోరాపుట్ జిల్లాలో జరుగుతుంది.



# వరుస సినిమాలతో స్పీడ్‌పెంచిన రితికాసింగ్





చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. విక్టరీ వెంకటేశ్ నటించిన గురు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది హీరోయిన్ రితికా సింగ్. ఈ మూవీ తర్వాత అంతగా ఆఫర్స్ రాలేదు.. తెలుగులో పెద్దగా కనిపించక పోయినా తమిళ్ లో సినిమాలు చేస్తుంది. చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. ఇప్పుడు తెలుగుతోపాటు తమిళం, మలయాళం చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ఓ గుర్తింపు సంపాదించుకుంటుంది. గురు సినిమా తర్వాత తర్వాత విజయ్ సేతుపతితో కలిసి ఆండవన్ కట్టలై, అలాగే రాఘవ లారెన్స్ సరసన శివలింగ సినిమాల్లో నటించింది రితిక. ఈ రెండు చిత్రాలు కూడా హిట్ గా నిలిచాయి. గురు తర్వాత నేరుగా మరే తెలుగు సినిమాలోనూ నటించలేదు రితిక. కేవలం నీవెవ్వరో అనే సినిమాలో కనిపించింది. ఇక ఈ ముద్దుగుమ్మ చివరిగా రజనీకాంత్ వెట్టయాన్ సినిమాలో నటించింది. వెట్టయాన్ చిత్రంలో కీలకపాత్ర పోషించింది. ఇందులో పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా ఆకట్టుకుందీ అందాల తార. సినిమాల సంగతి పక్కన పెడితే.. రితిక సోషల్ మీడియలో ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ చేసే వర్కౌట్లకు అభిమానులు, నెటిజన్లు ఆశ్చర్యపోతుంటారు. అలాగే కొన్ని క్రేజీ ఫోటోలను కూడా సోషల్ మీడియాలో పంచుకుంటూ ఉంటుంది ఈ వయ్యారి భామ. తాజాగా రితిక షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి.